సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 1 , ఏప్రిల్ 2025
8 పేజీలు

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వివిధ కుటుంబాల పరామర్శ







# మతసామరస్యానికి వేదిక 'కొత్తగూడెం నియోజకవర్గం'

రంజాన్ ప్రత్యేక ప్రార్థనలల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

- బిన్నమతాలు, కులాల కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుంది
- వర్ఫ్ బోర్డు సవరణ బిల్లును సమిష్టిగా అడ్డుకుందాం
- రాజ్యాంగంలో రాసుకున్న హక్కులను తుడిపేసే హక్కు బీజేపీకి లేదు
- మోడీ నిర్ణయాలతో ముస్లిం హక్కులకు ప్రమాదం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- అనాది నుంచి మాతారసమరస్యానికి వేదికగా, ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా కొత్తగూడెం నియోజకవర్గం నిలుస్తోందని, పండుగలన్నీ కులమాతలకతీతంగా జరుపుకుంటూ ఐక్యతను చాటడం హర్షణీయమని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగను సందర్బంగా సోమవారం బోడగుట్ట ఈద్గాలను సందర్శించి రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భిన్న మతాలు, విభినన్న కులాల సమ్మేళనమే భారత దేశమని, అందరం కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని, దేశం అభివృద్ధివైపు పయనిస్తుందన్నారు.

2లో



# ట్రైబల్ ట్రైబల్ మ్యూజియంను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలి

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

- ట్రైబల్ మ్యూజియంను సందర్శించిన పిఓ

2లో

భద్రాచలంఐటిడిఏ, సూర్య(మేజర్ న్యూస్)- శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, పట్టాభిషేకం ఏర్పాట్లను ప్రముఖులు సందర్శించే అవకాశం ఉన్నందున తప్పకుండా గిరిజన మ్యూజియాన్ని తిలకించడానికి వచ్చే సూచనలు ఉన్నందున ట్రైబల్ మ్యూజియము ప్రముఖులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించారు.



# రేషన్ షాపుల్లోకి సన్న రకం బియ్యం

వివరాలు 2లో..

- మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సన్న బియ్యం పంపిణికి సిద్ధం...
- మండల వ్యాప్తంగా 17,132 రేషన్ కార్డులు
- 28 రేషన్ దుకాణాలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : వాడికి సన్న రకం బియ్యం అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. ఇప్పుడా ఇప్పుడా అని ఎదురుచూసిన పేదవాడి ఆశలను నిజం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి 15 నెలలు పోతున్న సన్న బియ్యం కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుందా లేదా అనే సందేహాలను పటాపంచలు చేస్తూ రేషన్ షాపుల ద్వారా సన్న రకం బియ్యాన్ని సరఫరా కి సిద్ధమైంది. మొదటగా అధికారికంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉగాది పర్వదినాన నల్గొండ జిల్లాలో ప్రారంభించారు. ఈ సమాచారం ప్రచారమాద్యాలలో తీవ్రంగా ప్రచారం కావడంతో ప్రజల సైతం నేటి నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తారా లేదా అని లబ్ధిదారులు రేషన్ షాపులలోకి సన్న బియ్యం వచ్చాయా లేదా అని వచ్చాయని నిర్ధారించుకుని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఇల్లందులో ఘనంగా ఆప్యాయతానురాగాల పవిత్ర రంజాన్ పండుగ సందడి

- ఈద్గా ప్రార్థన సమావేశంలో పాల్గొన్న ఇల్లందుఎమ్మెల్యే కోరం కనకయ్య
- దుబాయ్ షేక్ వస్త్రదారణతో పలువురిని ఆకర్షించిన ఎమ్మెల్యే
- ఈద్గా ప్రార్థన సమావేశంలో వేలాది మంది ముస్లిం సోదరుల హాజరు

వివరాలు 4లో..



# మతసామరస్యానికి వేదిక 'కొత్తగూడెం నియోజకవర్గం'





మొదటి పేజీ తరువాయి

పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు ఆచరించే ఫిత్రా, జకాత్ వంటి నియమాలు పేద వాడి ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకున్నవేనని, సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలితీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైనది, మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరిస్తే సమాజంలో శాంతి ఆవిష్కృత మవుతుందన్నారు. ముస్లింలకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందని, అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తెచ్చేందుకు పూనుకుందన్నారు. రంజాన్ మాసంలో ఈ బిల్లును తెరపైకి తెచ్చి ముస్లిం కుటుంబాలను ఆందోళనకు గురి చేస్తోందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థకు పెను ప్రమాదమని, రాజ్యాంగ పరిరక్షణకు, లౌకిక వాదాన్ని కాపాడేందుకు దేశ ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, ఈద్గాల అధ్యక్షులు ఫారూఖ్ ఏస్థాని, డిఎస్పీ రహమాన్, అబిద్ హుస్సేన్, జహంగీర్ షరీఫ్, రబ్ సహాబ్, యూసుఫ్, జావీద్ సాటే, బాసిత్, ఖాద్రి, యాకుబ్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నేరెళ్ల శ్రీనివాస్, పి సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లిం సోదరులు పాల్గొని ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు . ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం,మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ముస్లిం సోదరీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.రంజాన్ పండుగ మన సమాజంలో ఆశ, సామరస్యం, కరుణ స్ఫూర్తిని పెంపొందించి, విజయం కలగాలని ఆకాంక్షించారు.నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, ప్రార్థనలతో ముగిసిందన్నాఆయన. జకాత్ పేరుతో సాటి వారిని ఆదుకునే దయా గుణం ముస్లిం వర్గంలోని మానవత్వానికి ప్రతిరూపమనారు. పేద కుటుంబాల సముద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అల్లా దయవల్ల విజయవంతం కావాలని కోరుకుంటూ.. అందరికీ మరొకసారి పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పట్టణంలోని ఈమధ్య వివాహమైన పిల్లి నరసింహారావు కుమారుడు సాయి నిఖిల్– భార్గవి నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం పట్టణంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదిమూలం శ్రీనివాసరావు కుటుంబాన్ని భట్టి విక్రమార్క పరామర్శించి శ్రీనివాసరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

# ట్రైబల్ ట్రైబల్ మ్యూజియంను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలి

మొదటి పేజీ తరువాయి



మ్యూజియంలో సందర్శకుల కొరకు ఏర్పాట్లు చేసిన వివిధ కళాఖండాలను, పెయింటింగ్ చిత్రాలను,చివరి దశలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటకులకు గిరిజన వంటకాల కోసం నిర్మాణం చేపడుతున్న స్టాల్స్ పూర్తిస్థాయిలో నిర్మాణం కంప్లీట్ అయిపోయి విద్యుత్ కనెక్షన్ కూడా పూర్తి కావాలని, పాతకాలపు ఇండ్లలో సందర్శకులు కూర్చోవడానికి అనుకూలంగా టేబుల్స్, కుర్చీలు ఏర్పాట్లు చేయాలని, గిరిజన తెగలకు సంబంధించిన సాంప్రదాయ దుస్తులు అందుబాటులో ఉంచాలని, మ్యూజియం లోపలికి ప్రవేశించగానే పర్యాటకులకు మంచినీటి సౌకర్యం కల్పించడానికి ఆర్ఓ ప్లాంట్, రిసెప్షన్ కౌంటర్ ఏర్పాట్లు చేయాలని, క్రీడల కోసం ఏర్పాటు చేస్తున్న బీచ్ వాలీబాల్, మ్యూజియం చుట్టూ పూర్తి స్థాయిలో భూమిని రేపు సాయంత్రం వరకు శుభ్రం చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏపీవో పవర్ వేణు, డీఎస్ఓ ప్రభాకర్ రావు, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, టీపీ శ్రీనివాస్, ఏ ఈ రవి, జిపిఈఓ శ్రీనివాస్, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొన్న దొండపాటి వాసు,అరెం రామయ్య



**శుభాకాంక్షలు తెలిపిన జె యు డబ్ల్యు జె సంఘ సభ్యులు**



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు(వాసు), తెలుగు దేశం పార్టీ జిల్లా నాయకులు అరెం రామయ్య, జూలూరుపాడు వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ సభ్యులు సోమవారం రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు.సూర్య దినపత్రిక మండల రిపోర్టర్ షేక్ సిద్ధిఖ్ నివాసంలో జరిగిన రంజాన్ వేడుకలో రామయ్య,వాసు,పూర్ణచందర్ రావు పాల్గొని సిద్ధిఖ్ కుటుంబ సభ్యులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఇచ్చిన విందును స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా పండుగను జరుపుకోవడం సంతోషకరమన్నారు.హిందూ,ముస్లిం అనే తారతమ్యాలు లేకుండా పండుగ వేడుకల్లో పాల్గొనడం ఆనందం కలిగించిందన్నారు. ప్రజలపై అల్లా కరుణ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఉపాధ్యక్షులు మోదుగు ప్రభాకర్,కార్యదర్శి బండ్ల వెంకట్, కోశాధికారి సవడం వెంకటేశ్వర్లు, మోదుగు ఆదాం,పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# రేషన్ షాపుల్లోకి సన్న రకం బియ్యం

మొదటి పేజీ తరువాయి

మండలం వ్యాప్తంగా 17, 132 రేషన్ కార్డులు ఉన్నాయి. మొత్తం లబ్ధిదారులు 46, 636 మంది ఉన్నారు. మండలం మొత్తం ఉన్న లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ సర్వం సిద్ధం చేసింది. అందులో భాగంగా పెనుబల్లి మండలానికి రెండు లక్షల 98, 301 కేజీల బియ్యాన్ని మండలానికి సరఫరా చేయాల్సి ఉంది. అయితే ప్రస్తుతానికి 60 నుంచి 70 శాతం వరకే సన్న బియ్యం సరఫరా చేసినట్టు సమాచారం. అవి పంపిణీ చేసే లోపు మిగిలిన 30 శాతం సరఫరా చేసే అవకాశం ఉంది. మొత్తం మీద మండలంలోని లబ్ధిదారులందరికి సన్నబియ్యం సరఫరా అవుతుంది. పెనుబల్లిలో మండలం మొత్తం రేషన్ షాపులు 28 ఉన్నట్టు అధికారులు తెలిపారు. మండలంలో మొత్తం 33 పంచాయతీలు ఉన్నాయి. ఇదేవిధంగా మండలంలోని 28 షాపుల్లో ఆదివారం వరకు పంపిణీ చేసిన దొడ్డు బియ్యం సుమారు 56 టన్నుల బియ్యం నిల్వ ఉన్నట్టు తెలిసింది. వాటిని ఎక్కడికి తరలించాలి ఎక్కడ ఉంచాలనేది తగిన సమాచారం రేషన్ షాపు డీలర్లకు ప్రభుత్వం నుండి ఆదేశాలు రాలేదని సమాచారం. ఏది ఏమైనా సన్న రకం బియ్యం సరఫరాతో పేదవాడి ఆకలి తీరుతుందని ప్రతి లబ్ధిదారుడు, మండల ప్రజలు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# పాలిటెక్నిక్ డిప్లొమా నుండి మొదలయిన ప్రస్థానం నేడు డైరెక్టర్ స్థాయికి చెరిచింది

**కె వెంకటేశ్వర్లు డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్**

**సింగరేణి ఉద్యోగుల పిల్లలు సింగరేణి పాలిటెక్నిక్ విద్యా సౌకర్యాలను వినియోగించుకోవాలి**

**ఎస్‌సీ పాలిటెక్నిక్ - సీనియర్ అధికారుల సందేశం**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– మైనింగ్ ఇంజనీరింగ్‌లో డిప్లొమాతో ప్రారంభించి, ఆ తర్వాత ఏఎంఐఇ (ఏ ఎం ఐ ఈ) పూర్తి చేసినట్లు సింగరేణి డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు వివరించారు. సింగరేణి డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లు విద్యార్థులతో తన జీవన ప్రస్థానాన్ని ఇలా పంచుకున్నారు. పీజీ డిప్లొమా ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌ను కూడా అభ్యసిస్తున్నట్లు తెలిపారు. ఈ స్థాయికి చేరుకోవడంలో తన కృషి, అంకితభావం కీలకమని ఆయన అన్నారు.తన ప్రసంగంలో ఆయన విద్యార్థులకు కీలక సందేశం ఇచ్చారు. డిప్లొమా ఇంజనీరింగ్ పూర్తి చేసిన తర్వాత ఉద్యోగాల కోసం ప్రాధాన్యత ఇవ్వకూడదని సూచించారు. డిప్లొమా పూర్తయ్యే సమయానికి విద్యార్థుల వయస్సు గరిష్ఠంగా 18 సంవత్సరాలు మాత్రమే ఉంటుందని, కనీసం 25 సంవత్సరాల వయస్సు వరకు ఉన్నత విద్యను అభ్యసించాలని ఆయన సలహా ఇచ్చారు. తన చదువు రోజుల్లో ఎస్‌సీ పాలిటెక్నిక్‌లో ఇప్పటి వంటి సౌకర్యాలు లేవని, కంప్యూటర్లు, డిజిటల్ లైబ్రరీ, క్రీడా సౌకర్యాలు అందుబాటులో లేవని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు ఈ కళాశాలలో అందుబాటులో ఉన్న అత్యాధునిక సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, కేవలం కొద్ది శాతం మంది విద్యార్థులు మాత్రమే కాకుండా అందరూ సమిష్టిగా విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాటలను బలపరిచే విధంగా కొన్ని సూచనలు కూడా ఇక్కడ జోడించడం జరిగింది:విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుని, డిజిటల్ లైబ్రరీని ఉపయోగించి తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని అధ్యయనం చేయాలి.క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి.ఉన్నత విద్య కోసం ప్రణాళికలు వేసుకుని, స్కాలర్‌షిప్‌లు, ఇంటర్న్‌షిప్‌ల వంటి అవకాశాలను అన్వేషించాలి.సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలి.ఈ వార్షికోత్సవ వేడుకలు విద్యార్థులకు ప్రేరణ కలిగించే వేదికగా నిలిచాయి. ఎస్‌సీ పాలిటెక్నిక్ యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు అందుకుంది.

# చిన్నారి శ్రీకర్ రెడ్డిని ఆశీర్వదించిన తల్లాడ ఎస్సై కొండలరావు



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :** మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి మనువడు పుల్లారెడ్డి, సౌమ్య దంపతుల కుమారుడు శ్రీకర్ రెడ్డి అన్నప్రాసన్న వేడుక సోమవారం తల్లాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ ఎస్సై కొండలరావు, ట్రైన్ ఎస్ఐ వెంకటేష్ హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్ట్ ఎండి బహదూర్,చలపతి గౌడ్ చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గు ల రాజశేఖర్ రెడ్డి,దారా శ్రీనివాసరావు,తదితరులు ఉన్నారు.

# అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగ




ఈద్గా లో సామూహిక ఈద్-ఉల్-ఫితర్ నమాజ్

నమాజ్ ను ఆచరించిన ముస్లిం సోదరులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** - ముస్లింల అత్యంత పవిత్ర రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు ఆదివారం ముగియడంతో సోమవారం రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదివారం సాయంత్రం నెలవంక కనిపించడంతో ముస్లిం సోదరులు నెల రోజులుగా చేపట్టిన రంజాన్ మాసపు ఉపవాస దీక్ష (రోజా)లను విరమించారు. పవిత్ర రంజాన్ నెలలో ముస్లిం సోదర, సోదరీమణులు పగలు ఉపవాసం ఉండి,రాత్రుల్లో ప్రత్యేక తరావి నమాజ్‌లో ఖురాన్‌లో సూచించిన అంశాలను వింటు,ఓర్పు,దయ బీదల పట్ల సోదరభావంతో మెలుగుతూ ఫిత్ర,జకాత్ లను చెల్లిస్తూ ఖురాన్ సూక్తులను పాటిస్తూ నడుచుకుంటారు.ముస్లింల పవిత్రమైన గ్రంథం ఖురాన్ రంజాన్ మాసంలోనే అవతరించిందని విశ్వసిస్తారు. జూలూరుపాడు ఈద్గాలో జూలూరుపాడు, పాపకొల్లు గ్రామాల ముస్లిం సోదరులు రంజాన్ పండుగ ఈద్-ఉల్-ఫితర్ సామూహిక నమాజులో పాల్గొన్నారు. జూలూరుపాడు మౌల్వి సాహెబ్ ఆప్తిషమ్,పాపకొల్లు మౌల్వి సాహెబ్ ఖలీలుల్ రహమాన్ ఖురాన్ లోని సందేశాన్ని ముస్లిం సోదరులకు వినిపించారు. ముస్లింలు సన్మార్గంలో నడుచుకోవాలని,ఇతరుల పట్ల సోదర భావంతో మెలుగుతూ దైవభీతి కలిగి ఉండాలని సూచించారు. మహమ్మద్ ప్రవక్త ఆచరణలు పాటిస్తూ ముస్లిం సమాజ హితం కొరకు దోహద పడాలన్నారు. పర మతాలను గౌరవిస్తూ,ఇస్లాం మత అభివృద్ధికి కృషి చెయ్యాలని సూచించారు. ఈద్-ఉల్-ఫితర్ పండుగ ప్రత్యేక నమాజ్ అనంతరం ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం మౌల్వి సాహెబ్ లను శాలువాలతో సత్కరించారు. జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి ఈద్గా ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు జరుగకుండా తమ సిబ్బందితొ బందోబస్తు నిర్వహించారు.

# దమ్మపేటలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు




**దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్)** - మండలకేంద్రంలోని ఉన్నటువంటి ఈద్గా వద్ద సోమవారం ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు స్థానిక ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మసీద్ ఇమామ్ ఎండి ఫయాజ్ ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ ప్రాముఖ్యతను తెలియజేశారు. నెల రోజులు కఠోరమైనటువంటి దీక్షలను పాటించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అల్లా గొప్పదనాన్ని చాటే తరావి నమాజులను పఠనం చేసి రంజాన్ మాసమును ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వారు ధన్యులని అన్నారు. ఈ క్రమంలోనే అల్లా విధిగా చేసిన ఐదు పూటల నమాజును స్థాపించి ప్రతి ఒక్క ముస్లిం దేవుని హృదయంలో చోటును సంపాదించుకోవాలన్నారు.అనంతరం ఈద్-ఉల్ ఫీతర్ ఇతర ప్రత్యేక నమాజును చదివించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు





రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు




మరోసారి మత సామరస్యాన్ని చాటుకున్న ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)**- ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన రంజాన్ మాసం ఈ నెల మొదటి వారంలో ప్రారంభమై ఉపవాస దీక్షలు దానధర్మాలు ఆధ్యాత్మిక సందేశాలు మహమ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లాల ప్రవచనాలతో నెల రోజులుగా సూర్యోదయం కంటే ముందు నుండి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం కనీసం ఉమ్మి కూడా మింగకుండ వయసుతో తారతమ్యం లేకుండా చిన్న పెద్ద ముసలి వారు సైతం భక్తిశ్రద్ధలతో కఠిన దీక్షను చేసిన ముస్లిం సోదరులకు ఆదివారం రాత్రి చంద్రవంక దర్శనంతో ఉపవాస దీక్ష ముగిసింది దీంతో సోమవారం ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను మండలంలోని చంద్రుగొండ, తిప్పనపల్లి, మహ్మద్ నగర్ గ్రామాల్లో ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని చంద్రుగొండ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు ఇమామ్ రంజాన్ పర్వదినం సందర్భంగా పండుగ గొప్పతనం, సమాజంలో మనిషి జీవనవిధానం, ప్రార్థనల సారాంశం, ముస్లింలు పాటించాల్సిన నియమాలు తదితర అంశాలపై ప్రార్థనల అనంతరం వివరించారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులకు పలు రాజకీయ పార్టీల నాయకులు, ఇతర మత పెద్దలు, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రుగొండ మండల సూర్య తెలుగు దినపత్రిక రిపోర్టర్ ఎస్కే జాఫర్ నివాసంలో జరిగిన ఈద్-ఉల్-ఫితర్ వేడుకల్లో పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తేనేటి విందును సేవించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, చలపతిరావు, గోవింద్ రెడ్డి, కేశబోయిన నరసింహారావు, నరుకుల్ల వాసు, నున్నా వెంకటేశ్వరరావు, దారా వెంకటేశ్వరరావు, రామరాజు, అంజన్ రావు, పోశం హనుమంతరావు, చిన్నంశెట్టి మహేష్, సిహెచ్ రాములు, మెకానిక్ చారి, బి శంకర్, నాన్నకు సంపత్, బుంగ శ్రీను, వారాధి సత్యనారాయణ, కుక్కుముడి లక్ష్మణ్, శ్రీరామ్ రమేష్, నల్లమోతు రఘుపతిరావు, భోగి కృష్ణ, రాంపండు, చీదెళ్ళ పవన్, సంకా శంకర్, కుదుమూరి సత్యనారాయణ, కృష్ణ ప్రసాద్, చందు (ప్రిన్స్), తేజ వత్తి వెంకటేష్, మండల పాస్టర్స్ వెల్ఫేర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే ఏసురత్నం, ప్రధాన కార్యదర్శి ఎస్ లాజరస్, ట్రెజరర్ జడ్సన్, సిఎస్ఐ ఫాదర్ ఆద్రూస్, కే ఎలియా కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం పెద్దలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోరం, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ,. మడత వెంకట్ గౌడ్




**ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్)**- ముస్లిం కుటుంబాలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో పవిత్రమైన రంజాన్ పండగ ఇల్లందులో అత్యంత కోలాహలంగా ఘనంగా జరుపుకున్నారు. ఇల్లందు పట్టణ శివారు ప్రాంతమైన కారేపల్లి కి పోయే దారిలో ఉన్న ఈద్గా ప్రత్యేక సమావేశంలో వేలాది మంది ముస్లిం సోదరులు హాజరై అల్లాను ప్రార్థించారు. ఈ ప్రత్యేక సమావేశానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు హరిప్రియ నాయక్ హాజరై ముస్లిం సోదరులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, లు ముస్లిం పెద్దలైన ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, ఏఐసీసీ విభాగానికి అనుబంధంగా ఉన్న నేషనల్ కిసాన్ కేత్ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకులు టీ షాప్ యాజమాని మున్నాభాయ్ ల ఇండ్లకు వెళ్లి వారి కుటుంబానికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పట్టణ నాయకులు చిల్లా శ్రీనివాస్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, పాల్గొనగా ఈద్గా సమావేశంలోదిండిగల రాజేందర్ జేకే శ్రీను, సిలివేరు సత్యనారాయణ, మునగంటి శివ, వసంత్, గిన్నారం రాజేష్ నెమలి ధనలక్ష్మి సత్తాల హరికృష్ణ, రాచపల్లి శ్రీను, ఎస్ కే. సర్దార్ పాషా,సనా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలు




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**- నెల రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో కఠోర ఉపవాసాల అనంతరం ముస్లిం సోదరులు మండల కేంద్రంతో పాటు కాచనపల్లి లో సోమవారం ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలను నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో ఈద్గా వద్ద, కాచనపల్లిలో మసీదు వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత గురువులు దివ్య ఖురాన్ లోని సూక్తులను వివరించారు. అనంతరం ఒకరికి ఒకరు అలై బలై చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, దాతృత్వం ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండుగ

రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నాగా సీతారాములు

సామూహిక ప్రార్థనలలో ఎమ్మెల్యే కూనంనేని, సాబీర్ పాషా లతో కలిసి పాల్గొన్న సీతారాములు



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**- రంజాన్ సందర్భంగా కొత్తగూడెం, పాల్వంచ ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా లతో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు క్రమశిక్షణ, దాతృత్వం ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండుగ అని అన్నారు. నెల రోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్షలు ఉండి ఇవాళ పండుగను ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని అందరు సుఖ సంతోషాలతో బాగుండాలని అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు.

# నేడే భద్రాచలంలో మంత్రి తుమ్మల పర్యటన

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్...




**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం భద్రాచలంలో పర్యటిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, బి, రాహుల్ సోమవారం ఒక ప్రకటనవిడుదల చేశారు.ఏప్రిల్ ఒకటో తారీకు ఉదయం 10 గంటలకు సుభాష్ నగర్ కూనవరం రోడ్డులో కొత్తగా నిర్మాణం చేపడుతున్న కరకట్ట పనులను పర్యవేక్షిస్తారని, ఉదయం 10:30 కు మిథిలా స్టేడియంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, పట్టాభిషేకం సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం, సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాఅన్ని శాఖల అధికారులతో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం పట్టాభిషేకం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు అధికారులు అప్పగించిన బాధ్యతలకు సంబంధించిన పూర్తిస్థాయి నివేదికలతో ఈ సమావేశమునకు హాజరుకావాలని కలెక్టర్ కోరారు.

# సైలోబంకర్ కారణంగా ఆదివాసులకు ఇబ్బందులు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలం గంగారం రెవిన్యూ గ్రామాల్లో సింగరేణి సంస్థ, కిష్టారాం గ్రామ సమీపంలో ఏర్పాటు చేసినటువంటి ,సైలోబంకర్ కారణంగా ఆదివాసీలు ,జీవన విధానానికి, వ్యవసాయ విధానానికి ,పశుసంపదకు ,పరిసర గ్రామాల్లో పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వివరించినట్లు ఆదివాసి గిరిజన శివ మానస సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కొమరం చిట్టిబాబు సోమవారం తెలిపారు. సింగరేణి సంస్థ కిస్టారం గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన, సైలో బంకర్ కారణంగా, ఆదివాసీల పశువులు ఈ మధ్యకాలంలో మృత్యువాత పడ్డాయని, పరిసర గ్రామాల్లో నివసించే ,ఆదివాసీలకు లంగ్స్ ప్రాబ్లంస్ ఉన్నాయని, ప్రత్యేక వైద్య బృందాలు, ఏర్పాటు చేసి, వీరి ఆరోగ్య పరిస్థితులపై వైద్య పరీక్షలు చేయాలని కోరారు. సైలబంకర్ ఏర్పాటు చేసినటువంటి ,సుమారు 20 కిలోమీటర్ల వ్యవధిలో, ప్రభుత్వం వెంటనే సూపర్ న్యూమర్ కమిటీలు వేసి ,వీరి జీవన విధానంపై అధ్యయనం చేయాలని ,ఆదివాసీలకు న్యాయం చేకూర్చాలని, ఆదివాసీల దగ్గర నుండి సింగరేణి సంస్థ వారు తీసుకున్నటువంటి ,భూములకు న్యాయపరమైన ప్యాకేజీలు ఇవ్వాలని, ఇప్పటివరకు పెండింగ్లో ఉన్నటువంటి, ప్యాకేజీలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ,చట్టపరంగా వారికి రావలసిన ప్యాకేజీలను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సింగరేణి ఎఫెక్ట్ గ్రామాల్లో యువతకు ,అదే సంస్థలో ఉపాధి కల్పించాలని, స్థానిక యువత ఉపాధి లేక, వేరే ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని కోరారు. ఉప ముఖ్యమంత్రి వెంటనే స్పందించి, సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్ ను పరిశీలించి, నివేదిక ఇవ్వవలసిందిగా సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు.

# ఏజెన్సీప్రాంతంలో అక్రమ కట్టడాలపై ప్రభుత్వంచర్యలు తీసుకోవాలి

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డిమాండ్



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** 1/70, వాల్టా, పీసా వంటి గిరిజన చట్టాలు ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాల నిబంధనలకు వ్యతిరేకంగా కొనసాగుతున్న అక్రమాల కట్టడాలపై ప్రభుత్వము వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్లైన్ నాయకులు సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కలసి జరుగుతున్న అక్రమాలపై వివరించి మెమొరండా అందజేశారు.ఈ నేపథ్యంలో చర్ల మండలంలో అక్రమ ఇసుక తరలింపు ఆపాలని ఇసుక రవాణా రైతులకు పంటలకు పర్యావరణానికి జరిగే నష్టాలను అరికట్టాలని, మండలంలో బహుళజాతి కంపెనీలకు చెందిన మొక్కజొన్న విత్తనాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, కంపెనీల చట్టవిరుద్ధ పోకోడలను అరికట్టాలని, భద్రాచలంలో ఆదివాసి చట్టాలకు విరుద్ధంగా 6 అంతస్తుల భవనం కూలి ఇద్దరు కార్మికులు చనిపోవడానికి కారణమైన బిల్డింగ్ ఓనర్ ను,అందుకు తోడ్పడిన ప్రభుత్వ అధికారులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని, షెడ్యూల్ ప్రాంత చట్టాలు ఉల్లంఘించడంపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి న్యాయం చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు.

# ఇల్లందులో ఘనంగా ఆప్యాయతానురాగాల పవిత్ర రంజాన్ పండుగ సందడి



## ఈద్గా ప్రార్థన సమావేశంలో పాల్గొన్న ఇల్లందుఎమ్మెల్యే కోరం కనకయ్య

## దుబాయ్ షేక్ వస్త్రదారణతో పలువురిని ఆకర్షించిన ఎమ్మెల్యే

## ఈద్గా ప్రార్థన సమావేశంలో వేలాది మంది ముస్లిం సోదరుల హాజరు





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందులో ఆప్యాయతాను రాగాల మధ్య పవిత్ర రంజాన్ పండుగ అత్యంత కోలాహలంగా జరిగింది. ముస్లిం సోదరులు ఒకరికొకరు ఈద్–ఉల్–ఫితర్ చెప్పుకుంటూ అలింగనం చేసుకుంటూ తెల్లటి టోపీ వస్త్రధారణతో ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు ఇల్లందుకు శివారు ప్రాంతమైన కారేపల్లి పోయే దారిలో నెలకొన్న ఈద్గా ప్రత్యేక ప్రార్థన సమావేశంలో వేలాది మంది ముస్లిం సోదరులు పాల్గొని అల్లాను ప్రార్థించారు. ఈ ప్రత్యేక ప్రార్థన సమావేశంలో ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య ప్రత్యేక దుబాయ్ షేక్ వస్త్రధారణతో ముస్లిం సోదరులందరిని పలకరించి అలింగణం చేసుకుంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నిజంగా దుబాయ్ షేక్ ఈద్గా ప్రత్యేక సమావేశా నికి వచ్చిండా?? ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యేనా అంటూ పలువురుని ఆశ్చర్యపరుస్తూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆశ్చర్యపోయే రీతిలో ప్రత్యేక వస్త్రధారణతో పలువురిని ఆకర్షించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కోరం కనకయ్య నమాజ్ చేస్తూ అల్లాను ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ముస్లిం సోదరులందరికీ ఎంతో పవిత్రమైన ఆనందకరమైన వేడుక అయిన రంజాన్ ఈద్–ఉల్–ఫితర్ ను ప్రపంచవ్యాప్తంగా గొప్పగా జరుపుకుంటారని ఆయన తెలిపారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే రంజాన్ పండుగ ఆశయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకునే ఈ పండగ ఆశయం దాన గుణాలను అలవర్చుకుని పేదలకు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈరోజుతో పవిత్ర రంజాన్ పండుగకు వీడ్కోలు పలికినప్పటికీ నెల రోజులపాటు ఉపవాస ప్రార్థనలతో తీసుకున్న తర్ఫీదులో దైవభీతి,శిక్షణ, దయాగుణం, సహనం,సోదర భావం, పరస్పర సహకార, సామరస్య భావన, ఒకరి కష్టసుఖాల్లో ఒకరు పాలుపంచుకునే గుణం, పరమత సహనం, సర్వ మానవ సమానత్వం లాంటి అనేక సదాచార సుగుణాలకు ఈ పండగ నిలయమని ప్రతి ఒక్కరు ఇవి పాటించినప్పుడే సమాజం ముందుకెళు తుందన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముస్లిం సోదరులకు అండగా ఉంటుందని, ఇందిరామరాజ్యంలో పేద మధ్యతరగతి ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఆర్థికంగా ఎదిగిన గొప్ప వారితో సమానంగా ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవారందరూ సన్న బియ్యం ఉచితంగా పొందే అవకాశం నేటితో ప్రారంభమైందన్నారు. రానున్న రోజుల్లో అనేక పథకాలను ఈ ప్రభుత్వం అందించనుందని తెలిపారు. ముస్లిం సోదరులందరు కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు నివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు,ఇల్లందు మునిసిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, మండల ప్రజాపరిషత్ వైస్ చైర్మన్ మండల రాము, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డేనియల్, నేషనల్ కిసాన్ కేత్ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్,రాష్ట్ర పీసీసీ కమిటీ సభ్యులు కూరగాయల వ్యాపారి షేక్ జానీ, ఇల్లెందు నియోజకవర్గ పంచాయతీ పరిషత్ చైర్మన్ మహమ్మద్ ఇబ్రహీం, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రవి బాబు,ఐఎన్టీయూసీ నాయకులు మహబూబ్, కాంగ్రెస్ సీనియర్ పట్టణ నాయకులు మడుగు సాంబమూర్తి, రాయల్ పాన్ టీ షాప్ మున్నాభాయ్, శ్రీదేవి పట్టణ నాయకులు బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, కాకాటి భార్గవ్, పడిదల నవీన్, డి శివకుమార్ ఉల్లింగ సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.



# హీరో రోషన్ని అభినందించిన టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాచలం నివాసి రషీద్ హీరో రోషన్ చలనచిత్ర రంగంలో వడివడిగా అడుగులేస్తూ అనేక చిత్రాల్లో నటించి , తాజాగా హీరో నాని నిర్మించిన "కోర్టు" సినిమా ద్వారా హీరోగా అరంగ్రేటం,చేసి అతి చిన్న బడ్జెట్ చిత్రాన్ని హిట్గా గా మార్చి, అందరి హృదయలో హీరోగా నిలిచిపోయారు. ఈ నేపథ్యంలో భద్రాచలం పట్టణానికి చెందిన యువ హీరో రోషన్ ను టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ హైదరాబాద్ లో తమ ఆఫీసులో పూల బొకే అందించి అభినందనలు తెలిపారు.

## భద్రాచలం ప్రముఖుల ప్రోత్సాహం..

రోషన్ ఎదుగుదలకి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు భద్రాచలం ప్రముఖుల అండదండలు మెండుగా ఉన్నాయని తెలుస్తుంది ఇందుకు కారణం భద్రాచలం పట్టణ ప్రముఖ కాంట్రాక్టర్ హలీంఖాన్ వద్ద రోషన్ తండ్రి రషీద్ ఒక సాధారణ అకౌంటెంట్ పని చేస్తూ తన కుమారుడి టాలెంట్ ని అతి చిన్న వయసులోనే గుర్తించి న తండ్రి రషీద్ బద్రాచలం నివాసి రాజేష్ తమ్మళ్ల డ్యాన్స్ మాస్టర్ రోషన్కు 4 సంవత్సరాల వయస్సు నుండే డాన్స్ లో మెలుకవలు నేర్పించారు. రోషన్ని ఉన్నత స్టేజ్లో చూడాలనే ఆశయం తో రషీద్ ఎంతో కష్టపడ్డాడు అందుకోసం అనేక రకాలుగా హలీం ఖాన్ దోహదపడ్డాడు అని స్థానికులు తెలుపుతున్నారు.



## బుడగం శ్రీనివాస్ ప్రత్యేక సత్కారం..

భద్రాచలం నివాసి రోషన్ హీరోగా తెరకెక్కిన కోర్టు సినిమా పెద్ద హిట్ సాధించడంతో బుడగం శ్రీనివాస్ రోషన్ తండ్రిని హైదరాబాదులో ఉన్న తన ఆఫీసుకి ఆహ్వానించి భద్రాచలం వాసులు ఇటువంటి సక్సెస్ సాధించటం గర్వకారణం అభినందించదగ్గ పరిగణిస్తూ అందుకు ప్రోత్సాహంగా కేక్ కట్ చేసి చిరు సత్కారం చేసి హీరో రోషన్ని తండ్రి రషీద్ ని బుడగం శ్రీనివాస్ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.బుడగం శ్రీనివాస్ గతంలోనే తనకు కళారంగం పట్ల ఉన్న మక్కుతో కళాకారులను ప్రోత్సహించాలని తత్వంతో ప్రస్తుతం టీవీ చలనచిత్ర రంగంలో టాప్ పొజిషన్లో యాంకర్ గా ఉన్న సుమాని క్యారెక్టర్ ఆర్టిస్టు హాస్యనటుడు శ్రీనివాసరెడ్డి ని ప్రొడ్యూసర్ గా సంకెళ్లు అనే టీవీ సీరియల్ ద్వారా వెండితెరకు పరిచయం చేసిన విషయం విధితమే.

# వక్ఫ్ బిల్లుకు నిరసనగా ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలు



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు చెందిన వక్ఫ్ బోర్డు ఆస్తులపై పార్లమెంట్ లో ప్రత్యేకంగా తీసుకురాబోతున్న బిల్లుకు నిరసనగా ముస్లింలు పవిత్ర పండగ రోజు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ఈద్గాకు వచ్చి ప్రత్యేక నమాజులు ఆచరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వక్ఫ్ బిల్లును రాజకీయ పార్టీలన్నీ ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు. అన్నదమ్ముల ఉన్న ఈ దేశంలో ఇలాంటి బిల్లులు తీసుకురావడం సరైన పద్ధతి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వైరా అమ్మాయికి గ్రూప్ వన్‌లో 129వ ర్యాంక్

**-తొలిప్రయత్నంలోనే విజయం సాధించిన సాహితీ**

**- ఐఏఎస్ నా లక్ష్యం: లక్ష్మీ సాహితి**

**వైరాసూర్యమేజర్ న్యూస్::**
తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాలలో వైరా కి చెందిన సంగేపు లక్ష్మి సాహితి రాష్ట్రంలో 129 ర్యాంకు, మల్టీ జోన్ 1 లో 69 వ ర్యాంకు సాధించింది. వైరా మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన సంఘపు వెంకటేశ్వర్లు కవిత దంపతులకు కొడుకు కూతురు ఉన్నారు. రెండో సంతానమైన లక్ష్మీ సాహితీ ఐఏఎస్ లక్ష్యంగా ప్రిపరేషన్ ప్రారంభించింది. ఎలాంటి కోచింగ్ లేకుండా హైదరాబాదులో ఉంటూ ఇంటి వద్దనే పట్టుదలతో రోజుకు 12 గంటలు చదువుపై దృష్టి సాధించి గ్రూప్ వన్ లో ర్యాంకు సాధించింది. సంఖ్యపు వెంకటేశ్వరరావు ఎల్ఐసి ఏజెంట్ గ ఉంటూ వైరాలో నివాసముంటున్నాడు. సంగేపు సాహిత్య ఒకటి నుంచి ఏడువ తరగతి వరకు వైరా మధు విద్యాలయం, 8 నుంచి 10వ తరగతి వరకు ఖమ్మం రీజోనేన్స్ ,ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య, డిగ్రీ హైదరాబాద్ నారాయణ ఇంటిగ్రేటెడ్ కళాశాల, పీజీ ఎంఏ ఉసుమనియ యూనివర్సిటీ అనుబ ంధం ప్రొఫెసర్ రాంరెడ్డి యూనివర్సిటీలో పూర్తిచేసింది. ఆంధ్ర ఏపీపీఎస్ మెయిన్స్ పరీక్షలకు సెలెక్ట్ అయిన లక్ష్మీ సాహితీ ఇంటర్వ్యూలో సక్సెస్ కాలేక పోయింది. అయినా పట్టుదలతో హైదరాబాదులోనే ఉంటూ ఎలాంటి కోచింగ్ సెంటర్ కు వెళ్లకుండా చదువుకుంటూ శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ వారు పెట్టిన టెస్ట్ సిరీస్లను రాసి పట్టుదలతో ముందుకు సాగింది. హరీష్ అనే ఉపాధ్యాయుడు ఇచ్చిన గైడెన్స్ తనని పట్టుదలగా ముందుకు సాగించాయని భవిష్యత్తులో ఐఏఎస్ కావడమే తన లక్ష్యమని తెలిపింది. సమాజంలో ఆడపిల్లలను చిన్నచూపు చూడొద్దని ఆడపిల్లలు అన్నిటిలో రాణిస్తారని ముఖ్యంగా ఉమెన్స్ సేఫ్టీ ఎంతో ఉపయోగమని అన్నారు.





ఖమ్మంలో చదువుకునే సమయంలో పాఠశాల వారు పెయిం టింగ్ కాంపిటేషన్ కు తీసుకెళ్లిన సమయంలో నేను పెయింటింగ్ వేస్తుండగా అప్పటి కలెక్టర్ సిద్ధార్థ జైన్ వచ్చి నా పెయింటింగ్ ను తిలకిస్తున్నారు. కానీ కలెక్టర్ అని నాకు తెలియదు తర్వాత ఉపాధ్యాయులు సిద్ధార్థ జైన్ కలెక్టర్ అని చెప్పడం జరిగింది .అప్పుడే నా మనసులో నేను ఎందుకు ఐఏఎస్ కాకూడదు అనే ఆలోచన తట్టింది ఆ ఆలోచనతో ఆ పట్టుదలతోనే ఐఏఎస్ కావడమే ధ్యేయంగా ప్రిపరేషన్ ప్రారంభించడం జరిగిందని ప్రస్తుతం గ్రూప్ వన్ లో ర్యాంకు సాధించాను ఐఏఎస్ లక్ష్యంగా ముందుకు కొనసాగుతా అని లక్ష్మీ సాహితి తెలిపింది

# దాతృత్వం చాటుకున్న పెడకంటి

**- కొత్తపల్లి కోడెత్రాసు కు వైద్య ఖర్చులు నిమిత్తం రూ,10 వేల నగదు వితరణ చేసిన పెడకంటి**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 31 :**
పట్టణంలో అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి కోడెత్రాసు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు తన ప్రధాన అనుచరులు అయినటు వంటి మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి కొత్తపల్లి కోడెత్రాసు కు వైద్య ఖర్చులు నిమిత్తం రూ,10 వేల రూపాయలను సోమవారం కోడెత్రాసు నివాస గృహా మైనటువంటి అంబేద్కర్ నగర్ కాలనీకి వెళ్లి పెడకంటి చేతుల మీదుగా అట్టి నగదును అందజేశారు సండ్ర చరవాణి ద్వారా కోడె త్రాసు ఆరోగ్య పరిస్థితులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సండ్ర



ప్రధాన అనుచరులు మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ సీనియర్ నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు జిల్లా పరిషత్ డైరెక్టర్ కల్లూరు సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు మేకల కృష్ణ ఉబ్బన వెంకటరత్నం కొరకొప్పు ప్రసాద్ అజ్మీర్ జమలయ్య శీలం శెట్టి కిరణ్ కంభంపాటి రమేష్ మోర్తాల పిచ్చిరెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మట్ట,తుమ్మల యుగంధర్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సోమవారం నాడు రంజాన్ పండుగ సందర్భంగా సత్తుపల్లి పట్టణం లోని ఈద్గా లో ముస్లిం సోదరులు నమాజ్ చదువుతు న్న సమయంలో వారిని సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగంధర్ కలుసుకొని ముస్లిం కుటుంబ సోదరులు అందరికి పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసినరు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్థానికం గా నేను , డాక్టర్ మట్టా దయానంద్ ముస్లిం లకు పూర్తి గా అండగా వుంటూ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తాము అనీ రాష్ట్ర మంత్రివర్యులు బట్టి , తుమ్మల , పొంగులేటి సహకారంతో ముస్లిం పెద్దలు తెలిపిన అన్ని సమస్యలు పరిష్కరిస్తాము అని సత్తుపల్లి, కల్లూరు లో షాదీఖానా త్వరలో నే పూర్తి అవుతుంది అని తెలుపుతూ అందరు సుఖ సంతోషాలతో ఉండాలి అని అల్లా ని ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## నూతన వాహనాన్ని ప్రారంభించిన డాక్టర్ మట్టా

**కల్లూరు మార్చి 31( సూర్య న్యూస్)**
మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు నూతన వాహనాన్ని ప్రారంభించి, శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ, పెద్ద బోయిన శ్రీనివాసరావు, రాజు బోయిన శ్రీనివాసరావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, తోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సండ్ర



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు సత్తుపల్లి పట్టణము లోని ఈద్గా లో సత్తుపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రార్థనలో పాల్గొని, ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపినారు.సండ్ర మాట్లాడుతూ నెలరోజులపాటు కొనసాగిన రంజాన్ ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలు, పేదలకు సంతర్పణ కార్యాలు నియోజకవర్గ వ్యాప్తంగా గొప్ప ఆధ్యాత్మిక వాతావారణాన్ని నింపాయని పేర్కొన్నారు. వీరితోపాటు కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమ, మల్లూరి అంకం రాజు, షేక్ రఫీ,చాంద్ పాషా, అమరవరపు కృష్ణారావు,అద్దంకి అనిల్, గంధ్ర రఘు, మేకల నరసింహారావు, మారుతి సూరిబాబు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, గాదె సురేష్, మిద్దె శ్రీను, వినుకొండ వెంకటేశ్వర్లరావు, తదితరులున్నారు.

## కోదండ రామాలయం గుడికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
వేంసూరు మండల పరిధిలోని కల్లూరుగూడెం గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సుమారు 50 లక్షల రూపాయలు తో " శ్రీ కోదండ రామాలయం " గుడికి సోమవారం సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగ మయి దయానంద్ ఘనంగా శంకుస్థాపన చేసినారు.ఈ కార్యక్రమం లో వేంసూరు మండలం, కల్లూరుగూడెం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పెడకంటి

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 31 :**



పట్టణంలో పలు ముస్లిం కుటుంబాల వారికి మండల బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పట్టణంలో గల ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు పెడకంటి రామకృష్ణ ముస్లిం సోదరులకు సోదరీమణులకు ప్రత్యేకంగా రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం ఆయన ముస్లిం సోదర సోదరీమణులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని వారు ఇచ్చిన సేమియా విందును ఆరగించారు ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్. ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ సీనియర్ నాయకులు కాటమనేని వెంకటేశ్వరరావు కల్లూరు సొసైటీ అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు ఎండి ఇస్మాయిల్ మేకల కృష్ణ ఎండి అబ్బాస్ అజ్మీర్ జమలయ్య కొరకొప్పు ప్రసాదు ఉబ్బన వెంకటరత్నం మోర్తాల పిచ్చిరెడ్డి సిహెచ్ కిరణ్, కంభంపాటి రమేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకు లు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) కృతజ్ఞతలు

**-జర్నలిస్టుల రైల్వే పాస్ అంశాన్ని పార్లమెంట్లో లేవనెత్తినందుకు ధన్యవాదాలు తెలిపిన ఖమ్మం జిల్లా కమిటీ**

**-జర్నలిస్టులకు రైల్వే పాసులు ఇప్పించి రాయితీ లభించేలాగా కేంద్రంతో సంప్రదింపులు కొనసాగించాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కోరిన టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

గత కొన్ని సంవత్సరాలుగా రైల్వే పాస్ లేక జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని, జర్నలిస్టుల రైల్వే పాస్ పై రాజ్యసభలో ప్రస్తావించి రైల్వే పాస్ ఇప్పించే లాగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ను ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) కమిటీ చేసిన విజ్ఞప్తి మేరకు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వే పాస్ పై ప్రస్తావించి జర్నలిస్టు పక్షాన గొంతు ఎత్తినందుకు ఖమ్మం జిల్లా టీజేఎఫ్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. 2018 నుండి రైల్వే పాస్ లోని 50% రాయితీని రద్దు చేసిందని, తిరిగి కొనసాగించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి టీఎస్ చక్రవర్తి తదితర జిల్లా కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ కమిటీ, నగర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే కుట్ర

**-రైతు ఆత్మహత్యలు నివారణ కై కౌలు రైతులకు భరోసా కల్పించాలి, -బొంతురాంబాబు**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**



భారత దేశం పూర్తి వ్యవసాయక దేశం . ఈ రంగం లో నేటికీ నూటికి 50 మంది పని చేస్తున్నారు. ప్రధాన ఆర్థిక వనరులు కూడా ఈ రంగం నుండే లభించటం దేశీయ వ్యవసాయం యొక్క గొప్పతనమని ఖమ్మం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. మండలం లోని విప్పలమడక గ్రామం లో ఆదివారం రాత్రి ఉగాది పర్వదినాన సి పి ఎం గ్రామ శాఖ ఆద్వర్యం లో ప్రారంభమైన స్టడీ సర్కిల్ లో రాంబాబు పాల్గొని వ్యవసాయ సంక్షోభం కారణాలు అనే అంశం బోధించారు. భారతీయ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెట్టే పెద్ద కుట్ర కు పాలకులు తెర లేపారని అన్నారు. అందుకు కారణం ప్రస్తుత ప్రభుత్వం కార్పొరేట్ల అనుకూల ప్రభుత్వమని స్పష్టం చేశారు. దేశ ఆర్థిక వనరులు సగానికి పైగా వ్యవసాయం పైనే వస్తున్నాయని, ఈ రోగం లో కూడా జొరబడి సంపదను కొల్ల గొట్టే ప్రయత్నానికి ఒడికట్టారని ఆవేదన వ్యక్తం చేసారు. వ్యవసాయ రంగాన్ని రక్షించుకునేందుకు ప్రపంచం లో ఏ దేశం లో జరగనంత గొప్ప రైతాంగ ఉద్యమం దేశ రాజధానిలో 13 నెలల పాటు జరిగింది. 750 రైతులు ఎండా,వాన,చలి,కరోనా ల కారణంగా మరణించినా ఉద్యమం వెనకడుగు వేయలేదని,అందుకే ప్రధాని మోడీ దేశ ప్రజల కు క్షమాపణలు చెప్పి మూడు రైతు నల్ల చట్టాలను వెనక్కు తీసుకొన్నట్లు ప్రకటించినా ,ప్రభుత్వం దొడ్డి దారిన వాటిని అమలు చేయాలని చూస్తుందని అన్నారు. భూమి కోసం దేశ స్వాతంత్ర్యం రాక ముందు నుండే సాగుతున్నప్పటికీ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జరిగిన పోరాటాలు తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం, తెభాగా ఉద్యమం ఉన్నప్రా వాయలార్ , తదితర పోరాటాలు గణతికెక్కినవని అన్నారు. నేటి ప్రభుత్వాలకు నిర్దిష్టమైన వ్యవసాయ ప్రణాళిక లేదన్నారు. స్వామినాథన్ కమీషన్ ను అమలు జరుపుతామని నమ్మించి గద్దెనెక్కి ఒక్క అంశం లో కూడా అటు వైపు అడుగు వేయలేదని అన్నారు. దేశం లో నేటికీ 50 శాతం మంది వ్యవసాయం పై ఆధారపడి వారు మాత్రమే జీవించటం కాక కోట్లాది మందికి అన్నం పెడుతున్న ఈ రంగాన్ని కార్పొరేట్ సంస్థల కు అప్పగించే కుట్రలో భాగమే గిట్టుబాటు ధరలు ప్రకటించక పోవటం అన్నారు. వ్యవసాయం లో నష్టాలు వచ్చేలా చేసి ,వ్యవసాయానికి దూరం చేయటం,తద్వారా రైతులే స్వయంగా కార్పొరేట్ సంస్థల ను పిలిచి భూములను అప్పగించేంత నికృష్ట చర్యలు అమలు చేస్తుందని అన్నారు. మహత్తర రైతాంగ ఉద్యమాల నిర్వహణ ద్వారా ,వ్యవసాయ రంగం నుండి ఎదిగిన నాయకులను చట్ట సభలకు పంపటం ద్వారా మాత్రమే ఈ రంగాన్ని నిలబెట్టుకో గలమని అన్నారు. దీంట్లో భూములున్న రైతులే కాక, కౌలు రైతులు కూడా నష్ట పోతారని,వారివెంట ఉండే వ్యవసాయ కూలీలు నష్టపోతారని అన్నారు. రైతులు,వ్యవసాయ కార్మికులు వ్యవసాయ రంగానికి బండి ఇరుసు లాంటి వారని ,రెండూ సమాన పాత్ర పోషిస్తేనే వ్యవసాయం అనే బండి నడుస్తుందని అన్నారు. రైతు ఆత్మహత్యలు నివారణ కై కౌలు రైతుల కు భరోసా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమం లో సి పి ఎంమండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు , గ్రామ మాజీ సర్పంచ్ లు సి పి ఎం సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య,కొలికొండ వీరభద్రం, రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరాబంధి సొసైటీ డైరెక్టర్ దేవభక్తిని అర్జునరావు, సి పి ఎం శాఖ కార్యదర్శి గరిడే పల్లి సుబ్బారావు, రుద్రాక్షల వెంకటాచారి, మోతిపల్లి రామారావు కొల్లా వెంకటేశ్వర్లు,ఇనపనూరి శ్రీను, కౌలు రైతులు కంచి డేవిడ్,బూరుగు పుల్లయ్య మహిళా సభ్యులు ముత్తమాల జ్యోత్స్న, మార్కమ్ కళావతి,బూరుగు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జారె





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-**

మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎం పికైన మొ ండివర్రె గ్రామపం చాయ తీలో ముమ్మరంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోవ ృవారం పరిశీలించారు. ఈ సందర్బ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందించే రూ 5 లక్షలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని నాణ్యతలో రాజీ పడకుండా లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం పవిత్ర రంజాన్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మొండివర్రె గ్రామ శాఖ అధ్యక్షులు సాకీర్ పాషా ఇంట్లో నిర్వహించిన రంజాన్ వేడుకలలో పాల్గొన్నారు. అదే గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు సాకీర్ పాషా, గ్రామశాఖ పాలకవర్గ సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ళపాడులో విషాదం

**-చెరువులో దిగిన తండ్రిని కాపాడబోయి కుమారుడు మృతి**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**







మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో రంజాన్ పండుగ వారి కుటుంబాన్ని విషాదంలో నింపింది. చెరువులో దిగిన తండ్రిని కాపాడే క్రమంలో తనయుడు కూడా నీట మునిగి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పటాన్ యూసఫ్ ఖాన్ (72) భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇద్దరు కుమారులు ఖమ్మంలో ఉంటుండగా ప్రస్తుతం మరొక కుమారుడైన కరిముల్లాఖాన్ తో కలిసి ఆళ్ళపాడులో ఉన్నారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా మసీదుకు వెళ్లి ఇంటికి వచ్చారు. గేదె చెరువు కట్ట వైపుకు వెళ్లి చెరువులోకి దిగటంతో యూసఫ్ ఖాన్ చెరువులోకి దిగాడు. తండ్రి ఆరోగ్యం సక్రమంగా లేదని చెరువులో దిగిన తండ్రిని తీసుకువచ్చే క్రమంలో కుమారుడు కరిముల్లా కూడా చెరువులో దిగాడు. చెరువులో అక్కడక్కడ గుంతలలో లోతు ఎక్కువగా ఉన్నందున ఈత రాక నీట మునిగి ఇద్దరు మృతి చెందారు. కరిముల్లా కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనపై ఎస్ఐ మధుబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమంగా నిలువ ఉంచిన నాటుసారా బెల్లం,పటిక పట్టివేత

## -ఎక్సైజ్ శాఖ అదుపులో ఇద్దరు వ్యక్తులు

## -120 కేజీల బెల్లం, 25 కేజీల పటిక, 2.5 లీటర్ల నాటుసారా స్వాధీనం

## -అక్రమ బెల్లం,ప ట్టిక నిల్వలను ఉపేక్షించం, -ఎక్సైజ్ సిఐ జయశ్రీ

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -**

మండలం కేంద్రంలో ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తృత దాడులు నిర్వహించారు.అక్రమంగా నిలువ ఉంచిన 120 కేజీల నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం, 25 కేజీల పటిక,2.5 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు.కొత్తగూడెం ఎక్సైజ్ సీఐ లావుడియా జయశ్రీ వివరాలను వెల్లడించారు. జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామంలోని మందనపు సుమన్ ఇంట్లో ప్రభుత్వ నిషేధిత నాటు సారా కు ఉపయోగించే బెల్లం,పట్టిక ను అక్రమంగా నిలువ ఉంచారనే నమ్మదగిన సమాచారంతో దాడులు నిర్వహించామని పేర్కొన్నారు. కిరాణా షాప్ నిర్వహిస్తున్న మిట్టపల్లి మణికంఠ కు చెందిన 120 కేజీల బెల్లం, 25 కేజీల పట్టిక ను స్వాధీనం చేసుకున్నామన్నారు. సుమన్ వద్ద 2.5 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని మణికంఠ,సుమన్ లను కొత్తగూడెం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశామని సిఐ జయశ్రీ తెలిపారు. ప్రభుత్వ నిషేధిత నాటు సారా కు ఉపయోగించే



బెల్లం,పట్టిక నిలువలను ఉపేక్షించేది లేదని,నాటు సారా తయారుచేస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని జయశ్రీ హెచ్చరించారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై శ్రీహరి,హెడ్ కానిస్టేబుల్ ప్రకాశరావు, ముత్తయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# వైరా బోడెపుడి కాలనీలో 330 మందికి విందు భోజనాలు



**వైరాసూర్యమేజర్ న్యూస్ః**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని బోడేపూడి కాలనీ యందు గల మసీదు నందు సోమవారం ఈదుల్ ఫ్రీతర్ అనంతరం కమి టీ సభ్యుల ఆధ్వర్యంలో 330 మంది కి పసందైన వంటలు వండి పండు గనాడు కూడా పస్తులు ఉండొద్దు అనే ఆలోచనతో ప్రతి ఇంటికి పార్సెల్ ద్వారా భోజనాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడెపూడి కాలనీ మరియు ఫిషరీస్ కాలనీ ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# మసీదులలో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ మత పెద్దలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. పెనుబల్లి మండల కేంద్రంలోని మసీదు వద్ద ముస్లిం సోదరులు భారీగా చేరుకొని ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. 28 లు కఠిన ఉపవాసం ఉండి ఉపవాస దినాలను ముగించుకొని పిల్లా పాపలతో భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాల మధ్య రంజాన్ పండుగను ముస్లిం సోదరులు జరుపుకున్నారు. ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు..

## -మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు...





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**

పాల్వంచ ఇందిరా కాలనీ ఈద్గా వద్ద ముస్లిం సోదర,సోదరీమణులకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.రంజాన్ పర్వదినం పురస్కరించుకొని వనమా మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని మతాల కులాల పండుగలకు కేసీఆర్ పెద్ద పీట వేశారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అరాచక పాలన సాగుతుందని తిరిగి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ అధికారంలోకి రావటం ఖాయ మని అప్పుడు అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుంది అని తెలిపారు.ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘ వేంద్ర రావు,కిలారు నాగేశ్వరరావు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్వి అధ్యక్షులు బత్తుల మధు చంద్, కాల్వ ప్రకాష్, పాల్వంచ బిఆర్ఎస్ రూరల్ అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి, కొత్వాల సత్యనారాయణ, బేతంశెట్టి విజయ్, తెలంగాణ సురేష్, కుంపటి శివ, శీలం సమ్మయ్య గౌడ్, నారకట్ల రాజశేఖర్, భూక్య వీరన్న, కటారి చంద్రశేఖర్, బొల్లోరిగూడెం హర్షవర్ధన్, చందు నాయక్, నవభారత్ ఆనంద్, తెలంగాణ గిరి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం విరమించుకోవాలి

## - బానోతు నరేందర్




**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)-**

హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో రియల్ ఎస్టేట్ వ్యక్తుల దాహం తీర్చేందుకే హెచ్. సియు భూముల వేలం వేయడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని పిడియస్ యూ ఇల్లందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ అన్నారు. సోమవారం చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో పిడియస్ యూ ముఖ్యుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రీయ విశ్వవిద్యాలయం లో కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పుతోందని తక్షణమే హెచ్ సియూ భూముల వేలం వేయడాన్ని విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు తమ భావప్రకటన, స్వేచ్ఛ ను ప్రకటించుకునే హక్కు లేకుండా గొంతు నొక్కుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివారం విశ్వవిద్యాలయంలోకి పోలీసులను పంపించి జేసిబి లతో భూమిని కబ్జా చేస్తుంటే అడ్డుకునేందుకు వెళ్లిన విద్యార్థులపై అమానుషంగా ప్రవర్తించడం దాడి చేయడం జరిగిందని ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులపై లేడీ కానిస్టేబుల్ లేకుండానే విద్యార్థినులను చూసి అసభ్యకరంగా పోలీసులు ప్రవర్తించారని అన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తున్న పిడియస్ యూ,హెచ్ సియూ అధ్యక్షుడు నాగరాజు ను స్టూడెంట్ యూనియన్ నాయకులను,ఇతర విద్యార్థి సంఘాల నాయకులను, విశ్వవిద్యాలయ విద్యార్థులను అరెస్టు చేసి మాదాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించడం హేమయమైనా చర్య అని ఈ ఘటనను పి డి యస్ యూ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హెచ్ సి యూ భూముల కబ్జాను వెంటనే ఆపి వెనక్కి వెళ్లాలని లేనిపక్షంలో ఆందోళనను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ ఇల్లందు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.సాయి, ఎ.పార్థసారథి, గంగాధర గణేష్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ - 1లో సత్తా చాటిన నవీన్ రెడ్డి

## -పట్టు వదలని విక్రమార్కుడు నవీన్ రెడ్డి

## -ప్రజాసేవయే తన లక్ష్యం

## -సివిల్ సర్వీస్ నే తన లక్ష్యం ,-నవీన్ రెడ్డి మనోగతం





**ఖమ్మం, సూర్య బ్యూరో**

**మార్చి 31:-** గ్రూపు వన్ ఫలితాల్లో ఖమ్మం రాపర్తి నగర్ కు చెందిన గంద్ర మల్లిఖార్జున రెడ్డి, లక్ష్మీ దంపతుల కుమారుడు గంద్ర నవీన్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో 48వ ర్యాంక్ సాధించి, సత్తా చాటాడు. నవీన్ రెడ్డి నాలుగో ప్రయత్నం లో 502 మార్కులు సాధించి, విజయ డంకా మోగించి, పట్టువీడని విక్రమార్కుడిగా ర్యాంక్ ను కైవశం చేసుకున్నాడు.నవీన్ రెడ్డి స్వస్థలం ముదిగొండ మండలం మాధాపురం గ్రామం. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నవీన్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ సివిల్ సర్వీస్ నే తన ఏకైక లక్ష్యమని చెప్పారు.నాలుగో సారి ప్రయత్నించి, గ్రూపు వన్ లో విజయం సాధించానని తెలిపారు. ఖచ్చితంగా సివిల్ సర్వీస్ సాధిస్తాననే నమ్మకం ఉందన్నారు.

## పలు గ్రామాల్లో రంజాన్ వేడుకలు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మండలం లోని వివిధ గ్రామాలలో రంజాన్ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి.మసీద్ లలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.హిందు ముస్లిం లు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలం లోని కోరట్లగూడెం లో జరిగిన వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,బచ్చలకూరి నాగరాజు,బోయిన వేణు, జెర్రిపోతుల అంజిని తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో పలు చోట్ల మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, రియల్టర్ల సంఘం నాయకులు తెల్లగొర్ల లింగస్వామి,షేక్ భాసింసాహెబ్,గంజికుంట్ల వెంకన్న,కుర్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మందిరంలో చెన్నై భక్తులు కచేరీ

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

స్థానిక రామదాసు ధ్యాన మందిరంలో చెన్నై కు చెందిన రామదాసు భక్తులు కచేరీ నిర్వహించారు.చెన్నై కు చెందిన 15 మంది భక్తులు సందర్శించారు.రామదాసు వాడిన బావిని పరిశీలించారు. ఆడిటోరియంలోని చిత్రాలు ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు.తొలుత రామదాసు విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. మందిరంలో కచేరీ ని చేపట్టారు. రామదాసు కీర్తనలను ఆలపించారు. ఈ సందర్భంగా భక్త బృందం ప్రతినిధులు మాట్లాడుతూ...దేశంలోని అన్ని రామదాసు మందిరాలను సందర్శించి కచేరీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తరామదాసు జన్మస్థలంలో భజనలు చేయటం మా అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఇక్కడి పవిత్రమైన వాతావారణం భక్తి భావాన్ని మరింత పెంచుతుందని అన్నారు.భక్తరామదాసు రచనలు ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగించేలా ఉన్నాయని' అన్నారు.ఈ ప్రాంతంలో జన్మించిన వారంతా



అదుష్టవంతులు అన్నారు. ఈ కార్యక్రమంలో మందిరం పూజారి సావిత్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరట్లగూడెంలో రంజాన్ వేడుకలలో పాల్గొన్న

### -రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మండల పరిధిలోని కొరట్ల గూడెం గ్రామంలో రంజాన్ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకుడు షేక్ మహబూబా బాషా గృహంలో ఏర్పాటు చేసిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముస్లింలు ప్రాముఖ్యమైన రంజాన్ పండగ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది అన్నారు.అందరికీ అల్లా ఆనందం కలిగించి నడిపించాలని కోరారు.అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొని సంతోషాన్ని పొందారు...ఆత్మీయంగా అందరినీ పలకరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన వేణు,కోత్తపల్లి సుబ్బయ్య,షేక్ బోదుల్,షేక్ మహబూబ్ పాషా,షేక్ నాగుల్ పాషా,సైదా,లాల్ పాషా,నాగుల్,అక్బర్, జావిద్,భూచక్రవరి ,నవీన్, నజీర్ తదితరులు పాల్గొన్నారు..

## క్రైస్తవ సమాజానికి రక్షణ కల్పించండి

### -ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు, -రెవరెండ్ పి.ఎనోష్ కుమార్

కామేపల్లి,సూర్య మేజర్ న్యూస్

క్రైస్తవ సమాజం కు రక్షణ కల్పించాలని అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ రెండ్ పి.ఎనోష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో ఏసుక్రీస్తు ప్రార్ధన మందిరం లో దైవ సేవకుల సదస్సు సోమ వారం జరిగింది.ఈ సమావేశా నికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పి.ఎనోష్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజలను సత్యమా ర్గము వైపు నడిపించుటకు సత్యాన్ని ప్రకటించే పాస్టర్లకు రక్షణ కల్పించాలని కోరారు. మండల కేంద్రంలో క్రిస్టియన్ భవన్ ఏర్పాటు చేయాలని, స్మశాన వాటికలు కొరకు స్థలం ఇప్పించాలని, క్రిస్టియన్ మైనా ర్టీ కార్పొరేషన్ లోన్స్ ఇప్పించాలని,నూతన మందిరాల నిర్మా ణం కొరకు నిధులు ఇవ్వాలని, క్రైస్తవులకు బిసిసి సర్టిఫికెట్ ఇవ్వాలని,అర్హత కలిగిన పాస్టర్లకు మ్యారేజ్ లైసెన్స్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మండల ప్రజల కొరకు ప్రత్యేకమైన ప్రార్ధనలు నిర్వ హించారు.ప్రజలు సమాధానం, ప్రేమ కలిగి ఉండాలని ప్రత్యేక మైన ప్రార్ధనలు జరిపారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




**ఏఐసిసి మండల కమిటీ ఎన్నిక:**

అసోసియేషన్ ఆఫ్ ఇండిపెం డెంట్ క్రిస్టియన్ కమిటీ (ఏఐసిసి) మండల అధ్యక్షులు గా నీలం విజయ రాజు, ఉపా ధ్యక్షులుగా వా%శీ% కుడోత్ జాన్స న్, ప్రధాన కార్యదర్శిగా యన్న మల శ్యాంసుందర్, కోశాధికారి గా సరిల్లా ఆనంద్ కుమార్, స హాయ కార్యదర్శిగా వీసం నెహె మ్యా (రాములు),ఆర్గనైజింగ్ సెక్రెటరీ వట్టం సాల్మన్, కార్య వర్గ సభ్యులుగా ఎస్.సుదర్శ న్, ఎస్.మహేష్,గౌరవ సలహా దారులుగా కొత్తగట్టు ఎలీషా, శంకర్ నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షుడు రెవ నిర్మల్ కుమార్, సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, నియోజకవర్గ కన్వీ నర్ కెనడీ రాజ్, నాయకులు తెళ్లురి సంజీవరావు,మోదుగు ఓనేసిం, కట్టా మహేష్, గరడేపల్లి జాన్,రాయల తిమోతి, పలువురు సేవకులు పాల్గొన్నా రు.

## వరసగా నాలుగు ఉద్యోగాలు సాధించిన సింధు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మండలం లోని మంగ్రాజుపల్లి గ్రామానికి చెందిన నెల్లూరి సింధు వరసగా నాలుగు ఉద్యోగ అవకాశాలు సాధించింది. తాజాగా గ్రూపు-1 లో మల్టీజోన్ లో మహిళా కోటా లో 64 వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 176 వ ర్యాంకు ను సాధించారు. ' గతంలో 2016 లోనే గ్రూపు-2 లో ఎంపీవో గా, గ్రూపు-3 లో సీనియర్ అకౌం టెంట్ కొలువులు సాధించింది. ప్రస్తు తం ఖమ్మం మున్సిపల్ వార్డు ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా సింధు మాట్లా డుతూ...తాను గ్రూప్స్ రాయటం కోసం చేసే సాఫ్ట్వేర్ ఉద్యోగం వదిలే శాను.గ్రూప్స్ కోసం తాను నిరంతరం కష్టపడ్డానని అన్నారు. గ్రూప్స్ ప్రిపేర్ కోసం దాదాపు 15 గంటల పాటు శ్రమించాను.పరీక్షల సమయ ంలో కేవలం మూడు గంటలు మాత్రమే నిద్రపోయానని పేర్కొన్నారు .అనుకున్న లక్ష్యం ను సాదించానన్నారు. అందుకు తన భర్త,కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిది అన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....



పాతికేళ్ల కిందట బడిలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాతకేళ్ళ తర్వాత మళ్లీ ఒక వేదికద్వారా కలిశారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో చదువుకున్న 2000-2001 బ్యాచ్ కు సంబంధించిన విద్యార్థులు అపూర్వ సమ్మేళనంను సోమవారం జీళ్ళచెర్వు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పదో తరగతి పూర్తయ్యాక ఎవరి దారిలో వారు వెళ్లారు. కొందరు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో స్థిరపడగా, మరి కొందరు వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు.2000-2001 బ్యాచ్ కి చెందిన విద్యార్థి సీనియర్ జర్నలిస్ట్ కొండా శ్రీనివాసరావు మరి కొంతమంది స్నేహితుల సహకారంతో తమ బాల్య మిత్రులు ఇప్పుడు ఎక్కడెక్కడ ఉన్నారో కొంతమంది వివరాలు సేకరించి వారికి వర్తమానం పంపి సోమవారం జీళ్ళ చెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయుటకు విద్యార్థులు ఎంతగానో కృషి చేశారు.తమ సహ విద్యార్థి కొండా శ్రీనివాసరావు నుంచి పిలుపు అందుకున్న అప్పటి విద్యార్థినీ, విద్యార్థులంతా ఎంతో ఆనందంతో తమకు జీవితంలో వచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని దేశం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి 25 వసంతాల నిరీక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాల్య మిత్రులందరికీ ఒకరికొకరు తమ పేర్లను పరిచయం చేసుకుని, 25 సంవత్సరాల క్రితం తమతో చదివిన విద్యార్థులను పోల్చుకొని గుర్తుపట్టి మధురానుభూతిని, అమితా ఆనందాన్ని పొందారు. ఆనాటి రోజుల గురించి ఒక్కొక్కరుగా వారికున్న జ్ఞాపకాలను స్టేజిపై తమ మిత్రులతో పంచుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా 25 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకున్నారు.4 గురు స్నేహితులు ఫారన్,అమెరికా, ఆస్ట్రేలియా లో స్థిరపడ్డారు. మరి కొందరు హైదరాబాదు నుండి వచ్చారు. ఆత్మీయ పలకరింపులు, ఆ లింగనాల నడుమ నాటి చిలిపి,అల్లరిచేష్టలు, మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. బాగానే బాగుండు అంటూ చర్చించుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులైన రాజయ్య, సీతారాములు, వీరస్వామి, సుజాత, అనిత,లలిత, పద్మ హైదరాబాదు నుండి వచ్చిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపకలను బహుకరించారు. నాడు చెప్పిన చదువులతోనే తాము ఈ స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. ఒకే చెంతకు చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరితో ఒకరు మాట్లాడుకుంటూ మళ్లీ కలుద్దాం అంటూ సెల్ఫీలు ఫోటోలు తీసుకుంటూ రోజంతా సందడిగా గడిపారు. మళ్లీ ఇలాంటి రోజు రావాలని కోరుకుంటూ పలువురు భావోద్వేగానికి గురయ్యారు. మధుర జ్ఞాపకాలు మూటగట్టుకుని సాయంత్రం తిరుగుపైనమయ్యారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విజయవంతం చేసిన తమ సహా విద్యార్థి పాత్రికేయ మిత్రుడు కొండా శ్రీనివాసరావు ను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో కొండ శ్రీనివాసరావు, ఐ నరేష్, రాజీవ్, వీరభద్రం, డి సైదులు, రామ్ గోపాల్, ఐ సైదులు, వీర రాఘవులు, కృష్ణ కుమారి, అనిత, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 01 ఏప్రిల్ 2025

# పంటలకు కోతుల బెడద..

## - బెంబేలెత్తుతున్న రైతులు..

## -పంట రక్షణ భారం..



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
పంట సాగు చేసే రైతులకు అన్నీ భారం మే అవుతున్నాయి. కాయకష్టం కు ఓర్చి,ఎరువులు భారం మోసి పంట చేతి కొచ్చే లోపు అతి వృష్టి అనావృష్టి నష్టం పొంచి ఉంటుంది. వీటికి తోడు నేడు కోతులు బెడద అదనపు భారంగా మారింది. తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామానికి చెందిన లపంగి రాములు రెండు ఎకరాల కౌలు భూమిలో వేరుశనగ సాగు చేశారు పిందె దశ లో ఉన్న ,వేరుశనగ పంటను వేళ్ళతో పీకి ధ్వంసం చేయడంతో రైతు రెండు ఎకరాల పంటను కోల్పోవాల్సి వచ్చింది తమకు వ్యవసాయ శాఖ,అటవీ శాఖలు సమన్వయంతో మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఉదయం లేచినప్పటి నుంచి సాయంత్రం వరకు, పంట చేనుకు కాపలా ఉండాల్సిన పరిస్థితులు ఉన్నా యి. కోతులు ఒక్కొక్కటి కాకుండా ఒకప్పుడు యుద్ధానికి పోయే భటుల లాగా గుంపులు, గుంపులుగా వస్తూ పంటలు నష్టం చేస్తునా న్నయి. ఒకవేళ గనుక ఒకరేమే ఉండి వెనుతిరి గితే, వారిపై దాడులు చేస్తూన్నాయి. ఇటు పంట నష్టాలు అటు ఆరోగ్య నష్టాలు, హాస్పి టల్ పాలవ్వడం జరుగుతుంది. చేతి కర్ర లేనిదే బయటికి వెళ్లే పరిస్థితులు లేవు. అని వారు ఆవేదన వ్యక్తం ఒకప్పుడు పల్లెల్లో కోడి కుస్తే తెల్లవారింది అని లేచేవారు, కానీ ఇప్పుడు కోతుల చప్పుడుతో లేవాల్సి వస్తుంది అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని వేసుకున్న రేకులపై తెల్లవారకముందే వాటిపై ఒక ఇనుప డబ్బాలో, కంకర రాళ్లు వేసి ఊపితే వచ్చే సౌండ్ తో, కోతులు రేకులను చప్పుడు చేయడంతో అప్పుడే తెల్లవారిందా అని లేచి చూస్తే ఓ అర్ధరాత్రి అవుతుంది అని, వాటి బాధతో తట్టుకోలేక లేవాల్సి వస్తుందని పల్లె ప్రజలు అంటున్నారు. ఇండ్లల్లో ప్రవేశించి ప్రజలకు భయంకరమైన భయాందోళనకు గురిచేస్తున్నాయి. గ్రామాల్లోని వాడవాడకు గుంపులు గుంపులుగా వందల సంఖ్యలో కోతులు ప్రవేశించి, ఇళ్ళలోకి ప్రవేశించి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో కోతులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ప్రజల మీద పడి దాడులు.. ఇలా వాటి ఆగడాలకు అంతులేకుండా పోతుంది. ప్రజలు భయం భయంగా కాలం వెళ్లదీస్తున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురాతనమైన పెంకుటిల్లు ఇంటిపై పెంకులు, ఇంట్లోని సామాగ్రీలను ధ్వంసం చేస్తూ, మనుషులపై దాడులు చేస్తున్నాయి. గ్రామాల్లో కోతుల దాడుల చేస్తే గాయాలపాలైనవారు ఉన్నారు. పల్లె ప్రజలు, మహిళలు ఆదమరిచినా ఇక అంతే సంగతులు. ఇంట్లోని వస్తువులన్నీ చిందర వందర చేస్తూ, బియ్యం బస్తాలను చింపేస్తూ, నానా రభస చేస్తున్నాయి.వీటి బాధలు నుండి అధికారులను, రాజకీయ నాయకులను, పాలకులు కాపాడాలని కోరుతున్నారు.

# అడ్డుకునేది ఎవరు?.. అసూయపడేది ఎవరు?

## -రాక్షస ఆనందం పొందుతున్న నాయకులు ఎవరు?

## -అభివృద్ధి నిరోధకులు స్వపక్షమా లేక విపక్షమా?

## -తుమ్మల మాటల వెనకున్న ఆంతర్యం ఏమిటి?

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
ఉగాది పర్వదినాన సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరి వారి గూడెం లో జరిగిన పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన సభలో అభివృద్ధి ప్రదాత వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రసంగం ఓకింత ఆశ్చర్యానికి,ఆనందానికి మధ్య ఆసక్తిగా సాగింది. కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయిన,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇచ్చిన మాటను నిలబెట్టుకోవటానికి ఒక్కొక్కటిగా హామీలు నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతుందని,తమ ప్రభుత్వం మీద ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకు సాగుతున్నామని తెలియజేశారు. రాజకీయ జన్మనిచ్చిన జిల్లాను అన్ని రంగాలలో ముందుంచి పక్క రాష్ట్రాలకు సైతం రోల్ మోడల్ గా తీర్చిదిద్దడానికి ప్రయత్నం చేస్తుంటే కొంతమంది బ్రోకర్లు రైతులను రెచ్చగొట్టి కాలువలు పూర్తిగా కాకుండా స్టే లు తెప్పిస్తున్నారని, చివరికి నిర్మాణ విషయంలో కూడా కొంతమంది నాయకులు అసూయతో ఫ్యాక్టరీ నిర్మాణానికి అడ్డంకులు సృష్టించి రాక్షసానంద పొందుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంతమంది అడ్డుపడిన, మరి కొంత మంది వీలు కాదంటున్న, ఇంజనీర్లు సైతం ఒప్పుకోకపోయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులను మంజూరు చేయించుకుని ముందుకు వెళ్తున్నామని ఆయన తెలియజేశారు.ఇంతకీ తుమ్మల చిరకాల కోరిక అయినా గోదావరి నీళ్ళను 10 జిల్లాలకు మళ్లించి రైతుల కాళ్ళను గోదావరి జలాలతో కడగటం,రైతులు ఆర్థికంగా నిలదుక్కుకోవడానికి లాభదాయకమైన పామాయిల్ పంట ఆసక్తి పండించాలి అంటే అందుబాటులో ఫ్యాక్టరీ ఉండాలని తలించి పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపడితే అసూయ పడుతున్న నాయకులు ఎవరు అనేది అంతుచిక్కని ప్రశ్నగా మారింది.సుమారు నాలుగు దశాబ్దాల తుమ్మల రాజకీయ జీవితంలో పదిమందికి ఉపయోగపడే పనికి తప్ప సొంత పని కోసం తన ముఖ్య అనుచరులే తన చెంతకు వెళ్లి ధైర్యంగా అడగలేరనేది జగమెరిగిన సత్యం.తుమ్మల అంటే అభివృద్ధి అంటే తుమ్మల. కర్షకుల పట్ల రక్షకుడు తుమ్మల. అటువంటి తుమ్మల జిల్లా అభివృద్ధి కోసం పాటుపడుతుంటే అవరోధాలు సృష్టిస్తున్న నాయకులు స్వపక్షమా లేక విపక్షమా అనేది తెలియాలంటే మరి కొంతకాలం వేచి చూడాల్సిందే..

# కూసుమంచిలో ముస్లింల ర్యాలీ..




**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను ని యమించాలనే ప్రతిపాదన రాజ్యాం గంలోని ఆర్టికల్ 26ను ఉల్లంఘిస్తు ందని, ఇది మత స్వేచ్ఛకు విరుద్ధమని వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా సోమవారం మండలకేంద్రంలో ముస్లింలు ద్విచక్ర వాహన ర్యాలీ ని . అనంతరం మండల కేంద్రంలో నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆసిఫ్ పాషా మాట్లాడుతూ కేంద్రం వక్ఫ్ బిల్లు సవరణ పేరుతో వక్ఫ్ ఆస్తులపై కన్నేయ్యడాన్ని నిరసిస్తూ ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ముస్లింలు నిరసన కార్యక్రమాలకు చేపట్టడం జరిగిందని అందులో భాగంగా నల్ల రిబ్బన్ ధరించి నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ముస్లింల పట్ల వివక్ష చూపిస్తుందని, సబ్ కా సాత్ -సబ్ కా వికాస్ అనేది కేవలం నినాదం లాగానే ఉందని ముస్లింల పట్ల వివక్ష చూపిస్తుందని అన్నారు. ముస్లింల పట్ల కక్ష పూరితంగా వ్యవహరించడం, వారిని అణగదొక్కడం కేంద్ర ప్రభుత్వానికి తగదని అన్నారు. ఈద్ ప్రార్థన అనంతరం ముస్లిం సోదరులు పాలేరు నుంచి కూసుమంచి వరకు ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిరసనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# ఘనంగా రంజాన్ వేడుకలు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
దైవభక్తి, శాంతి సమైక్యతకు, సోదర స్నేహ భావాలు, దానధర్మాలు వంటి దివ్య సుగుణాల పరిమళభరిత సారమే రంజాన్ పర్వదినం అని సయ్యద్ సైదా సందేశమిచ్చారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని జింకల గూడెం గ్రామంలో మదీనా మసీదులో రంజాన్ పర్వదిన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాలు, ఇఫ్తార్ల ముఖ్య ఉద్దేశమన్నారు. జింకల గూడెం గ్రామంలోని ముస్లిం సోదరులు సంప్రదాయ పద్ధతిలో రంజాన్ పండుగను వైభ వంగా జరుపుకున్నారు. ఉదయం ఎనిమిది గంటలకే గ్రామంలోని ఈద్ వద్దకు ముస్లిం సోదరులు పిల్లలు, పెద్దలు నూతన వస్త్రాలు ధరించి ప్రార్థన కోసం మసీదు వద్దకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సల్వా పందిర్లు కింద ప్రార్థనలు చేశారు. ప్రార్థన అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు అలింగనం చేసుకున్నారు. పలువురు హిందూ సోదరులు ముస్లిం సోదరులకు రంజాన్ శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇమామ్, సయ్యద్ ఇమామ్, సయ్యద్ సైదా, సయ్యద్ జాఫర్,సయ్యద్ అజీమ్. షేక్ రఫీ, సయ్యద్ సైదా,సయ్యద్ యాసీన్, సయ్యద్ కాశీబ్ , సయ్యద్ జినాయిద్, ఎస్.కె ఇబ్రహీం,ఎస్.కె చందు,తదితరులు పాల్గొన్నారు

# కూసుమంచిలో భక్తిశ్రద్ధలతో "ఈదుల్ ఫితర్"



**కూసుమంచి సూర్యమేజర్ న్యూస్..**
మండల కేంద్రంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదిన సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవడం అభినందనీ యమని అన్నారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మతసామంˆస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మా సం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెం పొందిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పలువురు రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



# చిన్నారి శ్రీకర్ రెడ్డిని ఆశీర్వదించిన తల్లాడ ఎస్సై కొండలరావు..



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**
మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి మనువడు పుల్లారెడ్డి, సౌమ్య దంపతుల కుమారుడు శ్రీకర్ రెడ్డి అన్నప్రాసన్న వేడుక సోమవారం తల్లాడలో నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి తల్లాడ ఎస్సై కొండలరావు, ట్రైన్ ఎస్ఐ వెంకటేష్ హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్ట్ ఎండి బహుదూర్,చలపతి గౌడ్ చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గు ల రాజశేఖర్ రెడ్డి,దారా శ్రీనివాసరావు,తదితరులు ఉన్నారు.

## గ్రూప్-1లో ఉద్యోగం సాధించిన అభ్యర్థులను సన్మానించిన ప్రముఖులు



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-** తల్లాడ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె సుస్మిత,పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు చింతా రాజు,చంద్రకళ దంపతులు కుమారుడు రాహుల్ లు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు 1 ఫలితాల్లో ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన సుస్మితా,రాహుల్ ను మండలానికి చెందిన రాజకీయ ప్రముఖులు ,జర్నలిస్టు బహుదూర్ శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారిరువురికి ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.

## డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం దంపతులను పరామర్శించిన మాజీ ఎంపీ నామ





**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ఆయన సతీమణి యాదమ్మ ప్రయాణిస్తున్న కారు ఖమ్మం నూతన కలెక్టరేట్ వద్ద రోడ్డు పై ఒక్కసారిగా గేదె అడ్డుగా రావడం తో కారు అదుపుతప్పి జరిగిన ప్రమాదం లో నాగభూషణం దంపతులు ఇద్దరికి స్వల్పంగా గాయాలు కాగా సోమవారం నాడు జిల్లా పర్యటన లో ఉన్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నేరుగా ఖమ్మం కార్పొరేషన్, మధురానగర్ కాలనీలోని నాగభూషణం నివాసానికి వెళ్లి ప్రమాదానికి గల కారణాలను, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించి, త్వరగా కోలుకోవాలిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూరకుల కుమారులు వెంకట్, వలరాజు లతో పాటు తాళ్లూరి జీవన్ కుమార్, చిరుమామిళ్ళ నాగేశ్వరరావు, వల్లభనేని రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, గొల్లపూడి హరికృష్ణ, మొర్రిమెకల కోటయ్య, చిత్తారు ఇందుమతి, భూక్య అశోక్, బానోత్ బాలాజీ, షేక్ మీరా, యువజన నాయకులు పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంని పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ..



**ఖమ్మం (సూర్య బ్యూరో):** మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం సత్తుపల్లి వెళ్తుండగా నూతన కలెక్టరేట్ వద్ద గేదె రోడ్డుకు అడ్డంగా రాగ కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. కారులో ప్రయాణిస్తున్న నాగభూషణం మరియు అతని భార్యకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వారి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

### – మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు లతో కలసి పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎంపీ నామ







**ఖమ్మం (సూర్య బ్యూరో):** సోమవారం నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పర్యటించారు. అందులో భాగంగా అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు లతో కలసి పాల్గొన్నారు. ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సూరంపాలెం గ్రామం లో జరిగిన మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు సోదరుడు రమేష్ దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో కలసి పాల్గొని రమేష్ చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించి మోరంపూడి అప్పారావు తో పాటుగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గం, సత్తుపల్లి పట్టణం లో గాదే సత్యనారాయణ, రూరల్ మండలం తాళ్లమడ గ్రామానికి చెందిన మందలపు సుబ్బారావు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి వెళ్లి పరామర్శించారు. అలానే వేంసూరు మండలం, ధూళ్ల కొత్తూరు గ్రామానికి చేరుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పలపాటి సుబ్బారావు దశదిన కర్మ కార్యక్రమం లో స్థానిక మండల నాయకులతో కలసి పాల్గొని సుబ్బారావు చిత్రపటానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారుఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, అవినేని శేషయ్య, కనకమేడల సత్యనారాయణ, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మధిర టౌన్ నాయకులు, మొండితోక జైకర్, రంగశెట్టి కోటేశ్వరరావు, కొంతారి రాఘవరావు, గొడ్డేటి మాధవరావు, తన్నీరు రవి,బిఆర్ఎస్ నాయకురాలు వగ్గేలా పూజ, ములకలపల్లి మాజీ ఎంపీపీ మట్ల నాగమణి, చంద్రుగొ%శీ%డ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దారా వెంకటేశ్వరావు(బాబు), అన్నపురెడ్డిపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ నరకుళ్ల సత్యనారాయణ, చంద్రుగొండ టౌన్ పార్టీ అధ్యక్షులు సురా వెంకటేశ్వరరావు, మండల నాయకులు, భూపతి రమేష్, వంకాయల పాటి బాబురావు, పోషం హనుమంతరావు, నల్లమల వెంకట నారాయణ,నరకుళ్ల వాసు, సిహెచ్ రామరాజు, అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు భారత రాంబాబు, వీరబోయిన వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకటేశ్వరరావు, వీరబోయిన అప్పారావు, దమ్మపేట మండల కార్యదర్శి దొడ్డా రమేష్, మండల నాయకులు చీకటి రామయ్య, బేతిని నాగేశ్వరావు, మన్నెం అప్పారావు, తాటి బొజ్జి, బాల శ్రీనివాసరావు, దొడ్డా శ్రీరామ్ మూర్తి, అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులుకాసాని చంద్రమోహన్, మందపాటి రాజమోహన్ రెడ్డి కోటూరి మోహన్ యూఎస్ ప్రకాష్ రావు, సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కూసంపూడి మహేష్, యాగంటి శ్రీనివాసరావు, సత్తుపల్లి మాజీ జెడ్పిటిసి కూసంపూడి రామారావు, నాయకులు మల్లూరి అంకం రాజు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, వినుకొండ వెంకటేశ్వరరావు, గాదే సురేష్ , వేంసూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పొగుట్ల వెంకటేశ్వరరావు, మారోజు సురేష్, మాజీ వైస్ ఎంపీపీ దొడ్డ వెంకట కృష్ణారెడ్డి, పుచ్చకాయల శంకర్ రెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, మిరియాల ప్రసాద్, కూరపాటి చెన్నారావు మేడా వెంకటేశ్వరరావు, మందడపు ఆశోక్ కుమార్, లగడపాటి శ్రీను, కర్నాటి సీతారాములు, చిత్తారు ఇందుమతి, భూక్య జ్యోతి, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, దుగ్గిదేవర యుదిస్టర్ తదితరులు పాల్గొన్నారు.

---

## పల్లెబోయిన, ధనియాకుల కుటుంబాలకు - మాజీ నామ పరామర్శ







**రఘునాథపాలెం –సూర్య మేజర్ న్యూస్ :-** రఘునాథపాలెం మండలం బూడిదెంపాడు గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు స్వర్గీయ శేషయ్య గారి సతీమణి పల్లె బోయిన పుల్లమ్మ పెద్దకర్మకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లెబోయిన చంద్రం, వాకదాని కోటేశ్వరరావు, వాకదాని పుల్లారావు తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పండితాపురం గ్రామానికి చెందిన ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు గారి తండ్రి వీరయ్య ఇటీవల చనిపోయారు. ఈ సందర్భంగా నామ సోమవారం నాడు వారి స్వగృహానికి వెళ్లి వీరయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరు జీవన్ కుమార్, గొడ్డేటి మాధవరావు, రఘునాథ్ పాలెం మండలం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వీరు నాయక్, వల్లభనేని వెంకట అప్పారావు, కాకనబోయిన నాగేశ్వరరావు, మందా రామకృష్ణ, కొత్తపల్లి వీరభద్రం, తుమ్మలపల్లి వెంకటప్పయ్య, షేక్ పాషా, మంద గురవయ్య, మల్లాది ఉదయ్ కుమార్, మంద సురేష్, కామేపల్లి మండలంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసాద్, కామేపల్లి పిఎసిఎస్ మాజీ చైర్మన్ తీర్ధాల చిదంబరం, వడియాల కృష్ణారెడ్డి, మల్లంపాటి శ్రీనివాసరావు, లకావత్ భీమా, యలమద్ది అప్పారావు, చల్లా హరి, దండగల దేవేందర్ తో పాటు నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ సందర్భంగా ఖమ్మం నగరంలో పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ..








ఖమ్మం (సూర్య బ్యూరో):
మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఈరోజు రంజాన్ పండుగ సందర్భంగా గాంధీచౌక్ ఈద్గా నందు ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేసారు.అనంతరం కార్పొరేటర్ మక్బుల్,మాజీ గ్రంధాలయ చైర్మన్ ఖమర్,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,మాజీ కౌన్సిలర్ నజీముద్దీన్,టౌన్ మైనారిటీ అధ్యక్షుడు షంసుద్దీన్,ప్రచార కార్యదర్శి షకీనా, నాయకులు తౌసిఫ్,ఖయ్యుమ్,మస్తాన్,మున్నా, అహ్మద్,ఆసిఫ్ ,షౌకత్, హకీమ్,ముజాహిద్,అబ్బాస్,అసద్,అఫ్జల్,వాహద్ తదితరుల ఇంటికి వెళ్ళి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, కార్పొరేటర్ కూరాకుల వలరాజు,మక్బుల్,నాగండ్ల కోటేశ్వరరావు, పసుమర్తి రామ్మోహన్,పల్లా రోజ్ లీనా, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్



కుమార్,జిల్లామైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,నాయకులు పాలడ ుగు పాపారావు,దనాలకొండయ్య,మాటేటి కిరణ్,దయాకర్,అశోక్, వీరేందర్, పిరోజ్,చోటు,సోహైల్, చంటి,ఇజారుద్దీన్,షారుఖ్,వాహిద్ పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్టాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన



ఖమ్మం (సూర్య బ్యూరో):
కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదింప చేయాలని చూస్తున్నా వక్ఫ్ చట్టాన్ని విరమింప చేసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం రఘునాధపాలెం మండలంలోని రాంక్యతండా గ్రామంలో గల మసీదులో రంజాన్ పర్వదినోత్సవ నమాజు అనంతరం ముస్లిం లు భుజంపై నల్ల బ్యాడ్జీలు కట్టుకొని నిరసన ప్రదర్శన తలబెట్టారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్. సైదుమియా , సొందు మియా , ఎస్ కే. జానీ మియా , ఆర్ఎంపీలు ఎస్ కే . ఖాదర్ మియా, షేక్. జానీ , షేక్ .బాబు మియా , ఎస్.కె. ఇబ్రహీం , పి. ఖాసీం సార్ , షేక్. ఖాజా మియా , సయ్యద్ జాఫర్ , ఎండి. ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులు రంజాన్ అలీ ఇంట్లో ఘనంగా రంజాన్ వేడుకలు..

## -హాజరైన రాయల, తుంబురు..



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...


మండలంలోని ఆంధ్రప్రభ పత్రికలో జర్నలిస్ట్ గా పనిచేస్తున్న మహ్మద్ రంజాన్ అలీ ఇంట్లో సోమవారం రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు కూసుమంచి లో పలువురు ముస్లిం సోదరుల ఇళ్లకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వారి ఇంటికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థలు చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబూరి దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇంటికి వెళ్ళి రంజాన్ అలీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగకు తనను ఆహ్వానించిన వారి ఇంటికి వెళ్లిన ఆయన వారు ఇచ్చిన విందు ఆరగించారు.రంజాన్ పండుగ ను ముస్లిం సోదరులు ఆనందంగా జరుపుకోవాలన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు తెలిపారు. అనంతరం రాయల నాగేశ్వరరావు, తుంబురు దయాకర్ రెడ్డి ని రంజాన్ అలీ సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, జీవన్ రెడ్డి, మాదాసు ఉపేందర్, బారీ వీరభద్రం, సత్యానారాయణ రెడ్డి హాజరైయ్యారు.

# ఎంపీ వద్దిరాజుకు టీడబ్ల్యూజేఎఫ్ సన్మానం

**-రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వేపాస్ లపై స్పందించినందుకు కృతజ్ఞతలు**

**-రైల్వేమంత్రిని ఒప్పించి పాస్ లు పునరుద్ధరించేలా కృషి చేస్తానని ఎంపీ హామీ**

**-జర్నలిస్టులందరి సమస్యపై వినతి ఇచ్చినందుకు టీడబ్ల్యూజేఎఫ్ కూ ఎంపీ అభినందనలు**



ఖమ్మం (సూర్య బ్యూరో):
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిని పార్లమెంటులో ప్రస్తావించినందుకు ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. ఖమ్మంలోని ఎంపీ స్వగృహంలో సోమవారం ఆయన్ను కలిసి కృతజ్ఞత పూర్వకంగా శాలువా కప్పి సన్మానించారు. రాజ్యసభలో ప్రస్తావించడంతో పాటు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసి వినతిపత్రం అందజేయటంపై ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల విషయంలో తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారు. తన విజ్ఞప్తి పై రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇప్పటికే రైల్వే టికెట్లలో ప్రజలందరికీ భారీ రాయితీలు ఉన్నాయని రైల్వే మంత్రి ప్రస్తావించినట్లు చెప్పారు. అయినా ఆ ఉన్న టికెట్లపై జర్నలిస్టులకు ఇచ్చిన రాయితీని పునరుద్ధరించాల్సిందేనని తాను కోరినట్లు ఎంపీ తెలిపారు. అవసరమైతే ఈ విషయంలో మిగతా ఎంపీలతో కలసి సమస్య పరిష్కారం అయ్యేవరకు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా 25 వేల మందికి పైగా జర్నలిస్టులు, దేశవ్యాప్తంగా లక్షల్లో ఉన్న జర్నలిస్టులు ఈ రైల్వే రాయితీని కోవిడ్ అప్పటి నుంచి కోల్పోతున్నారని తాను రాజ్యసభలో టీడబ్ల్యూజేఎఫ్ ఇచ్చిన వినతినే ప్రస్తావించానని, రైల్వే పాస్ లను పునరుద్ధరించాల్సిందేనని కోరినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చినందుకు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీని ఎంపీ అభినందించారు. ఎంపీని కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, వెగినాటి మాధవరావు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దుబ్బాకుల శ్రీను, కానంగి భిక్షం తదితరులు ఉన్నారు.

# సన్న బియ్యం పథకం విజయవంతం చేయండి

ఖమ్మం (సూర్య బ్యూరో):
పాలేరు నియోజకవర్గంలో రేపటి నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు కానున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అన్ని మండలాల్లో విజయవంతం చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయా మండల కేంద్రాల్లో జరిగే బియ్యం పంపిణీ కేంద్రాల వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతినిధులుగా ప్రజలకు పథకం ఆవశ్యకతను గురించి వివరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు సూచించారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు.



# ఇల్లందులో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు





**ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** రంజాన్ పర్వదిన సందర్భంగా పురస్కరించుకుని ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు హరిప్రియ నాయక్ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు కలుసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం భారత రాష్ట్ర సమితి కుటుంబంలో భాగమైన ముస్లిం సోదరుల స్వగృహాలకు వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలిసిపండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.హరిప్రియ నాయక్ తోపాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ , ఇల్లందు పట్టణ పార్టీ శ్రేణులతో కలిసి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొనే సామూహిక ప్రార్థన స్థలం ఈద్గా వద్దకి వెళ్లి ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించి వారికి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ లౌకిక తత్వాన్ని కాపాడుతూ, శాంతియుతంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్షల నిర్వహించి ఈరోజు పండుగ నిర్వహించుకుంటున్న ఇల్లందు నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కుల మతాలకతీతంగా పేద ధనిక బేధం లేకుండా పార్టీలకతీతంగా ఈ పర్వదినాన్ని జరుపుకోవడం అనేది సంతోషంగా ఉందని అన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ భారత రాష్ట్ర సమితి యందు పట్టణ శ్రేణులతో కలిసి భారత రాష్ట్ర సమితి కుటుంబంలో భాగమైన మహమ్మద్ జబ్బార్, అబ్దుల్ నబీ,ఎస్.కె చాంద్ పాషా, ఇమ్రాన్, మొహమ్మద్ రబ్ ముస్లిం సోదరుల స్వగృహాలకు వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి పాయసాన్ని సేవించి వారికి వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ వేళ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గతమ స్వగృహాలకు వచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 11 వార్డ్ మాజీ కౌన్సిలర్ జె కె శీను, తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ,ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, ఇల్లందు పట్టణం మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ఇల్లందు పట్టణ కమిటీ గిన్నారపు రాజేష్, యువజన నాయకులు మరియు సోషల్ మీడియా విభాగం సాత్తలహరికృష్ణ, రాచపల్లి శీను, నారపక వసంతరావు, ఎస్కే సర్దార్ పాషా, సుందరగిరి శీను, సనా రాజేష్, బజార్ సత్యనారాయణ, లలిత్ కుమార్ పాసి, ములుగుంద్రు ఉపేందర్, నెమలి నిఖిల్, మునిగంటి శివ, గడ్డి శీను, దుంపటి కృష్ణయ్య, కొంద్రు శ్రీకాంత్, పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలలో కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సిఎండి ఎన్ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఎద్యుకేషనల్ సొసైటీ ప్రతి పాఠశాల, కళాశాలలో కెరీర్ కౌన్సెలింగ్ సెల్‌లను ఏర్పాటు చేయనుంది.ఎస్ఎస్ సి, ఇంటర్మీడియట్, పోకీటెక్నిక్, డిగ్రీ మొదలైన కోర్సుల తర్వాత ఏమి చేయాలనే దానిపై విద్యార్థులకు చాలా సందేహాలు, గందరగోళం, డైలమాలు ఉంటాయి. వారికి కొన్ని సార్లు స్పష్టత, సరైన మార్గదర్శకత్వం ఉండకపోవచ్చు. ఇది తప్పు లేదా తగని మార్గాన్ని తీసుకోవడానికి దారితీయవచ్చు. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుంది. వారి ఆసక్తి, ఆప్టిట్యూడ్, సామర్థ్యం ప్రకారం సరైన కోర్సు, సరైన ఫీల్డ్ ఎంచుకోవడం చాలా ముఖ్యం. సింగరేణి ఎద్యుకేషనల్ సొసైటీ నిర్వహిస్తున్న అన్ని పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాలల్లోని లెక్చరర్లకు ఎన్ బలరామ్ సిఎండి సింగరేణి ఆదేశాల మేరకు మద్రాస్ ఐఐటి నుండి కెరీర్ కౌన్సెలింగ్ లో ప్రత్యేకంగా, చక్కగా శిక్షణ ఇవ్వబడింది. సింగరేణి పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులు, లెక్చరర్లందరూ సర్టిఫైడ్ కెరీర్ కౌన్సెలర్లు. సిఎండి ఎన్ బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి ఎద్యుకేషన్ సొసైటీ సింగరేణిలోని ప్రతి పాఠశాల, కళాశాలలో కెరీర్ కౌన్సెలింగ్ సెల్‌ను ఏర్పాటు చేస్తోంది. కెరీర్ కౌన్సెలర్లు విద్యార్థుల అభిరుచులు, సామర్థ్యాలను అంచనా వేస్తారు, ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియేట్, పాలిటెక్నిక్, డిగ్రీ, పిజీ కోర్సుల తర్వాత ఉత్తమ కెరీర్ ఎంపికను సూచిస్తారు. సింగరేణి విద్యాసంస్థల విద్యార్థులు లేదా సింగరేణి ఉద్యోగుల పిల్లలు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పిల్లలు, స్థానిక పిల్లలు ఎవరైనా సింగరేణి ఎద్యుకేషనల్ సొసైటీ కెరీర్ కౌన్సెలర్‌లను సంప్రదించి ఉచితంగా తమ భవిష్యత్తు గురించి సరైన మార్గదర్శకత్వం పొందవచ్చు.తెలుగు నూతన సంవత్సర ఉగాది సందర్భంగా ఈ విషయాన్ని ప్రకటించడం సంతోషంగా ఉంది.

# రాజీవ్ యువ వికాస పథకానికి అర్హులైన యువకులు దరఖాస్తులు చేసుకోవాలి





**అధికారులు అవగాహన కల్పించాలి**

**ఈనెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలి**

**వీడియో కాన్ఫరెన్స్ లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్)–** యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులైన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు 2025 ఏప్రిల్ 14లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. రూ 50 వేల లోపు రుణం వంద శాతం మాఫీ, రూ 1లక్ష లోపు రుణం 90 శాతం మాఫీ, రూ 1లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. రూ 2లక్షల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. అలాగే ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న తర్వాత కలెక్టరేట్ కార్యాలయాలలో, ఎంపీడీవో ఆఫీసులలో, మున్సిపల్ కార్యాలయాలలో ప్రజా పాలన హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినందున అక్కడ ఉన్న సిబ్బంది తప్పనిసరిగా ఫిజికల్ గా అప్లికేషన్లు తీసుకొని కరెక్ట్ గా ఉన్నది లేనిది చెక్ చేయాలని అన్నారు.

**ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ రాజీవ్ యు వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. నిరుద్యోగులైన యువత ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకొని ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేసిన తర్వాత వాటిని తీసుకొని కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన హెల్ప్ డెస్క్ లలో ఆన్లైన్లో ఎంట్రీ చేస్తున్నామని, తమరి సూచనలు ప్రకారము హెల్ప్ డేస్ కార్యాలయంలో ఫిజికల్గా అప్లికేషన్లు అందుబాటులో ఉంచి తీసుకుంటామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మైనార్టీ అధికారి సంజీవరావు, ఎస్సీ కార్పొరేషన్ ఉపేందర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి అనసూయ, మెప్మా పిడి రాజేష్, డి ఆర్ డి ఓ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8న చలో హైదరాబాద్ ప్రజాధర్నాను జయప్రదం చేయండి




**న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవు నూరి మధు.**

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్‌న్యూస్) –** ఈనెల 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ప్రజాధర్నాను విజయవంతం చేయాలని ముద్రించిన వాల్ పోస్టర్లను సోమవారం ఇల్లందు మండల పరిధిలోని పాత రొంపేడులో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ(ఎం–ఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు,జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరావు,ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం పాల్గొని మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండ కు తెగబడుతున్నాయని అన్నారు.చత్తీస్గడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు.ఈ హత్యకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ,విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు,మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,రాష్ట్ర నాయకులు ఎండి. రాసుద్దీన్,డి.ప్రసాద్, తోడేటి నాగేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు యాసారపు వెంకన్న,రావూరి ఉపేందర్ రావు,ఏఐటిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సూర్ణపాక నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్లు అజ్మీర శంకర్, వి.సరోజన, న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు, డివిజన్ నాయకులు భూక్య హర్జ,కోరం సీతారాములు, నరేష్, బత్తిని సత్యం,ఈసం కృష్ణ,చింత ఉదయ్, పూనెం రంగన్న,కల్తి వెంకటేశ్వర్లు, ఎట్టి నరసింహారావు, అటికం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 1, ఏప్రిల్ 2025

# నియంతలాగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### నిర్బంధాన్ని ప్రయోగిస్తూ అక్రమ అరెస్టులు చేస్తే ఊరుకునేది లేదు..

### వేలం వేస్తున్న భూములలో జేసీబీలను, బుల్డోజర్లను వెనక్కి పంపాలి..

### ఎస్ఎఫ్ఐ- పిడిఎస్ భద్రాచలం డివిజన్ కమిటీ డిమాండ్...

### వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**భద్రాచలం సూర్య (మేజర్‌న్యూస్)** –విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణ కేంద్రంలోని నిరసన కార్యక్రమం తెలియజేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సమైక్య (పిడిఎస్) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం, దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం రవీందర్, రామ్ చరణ్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం, ఎస్ఎఫ్ఐ పిడిఎస్ నాయకులు శివ ప్రశాంత్, భూపేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసిందని, నియంతృత్వాన్ని,అహంకారాన్ని ప్రదర్శించిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అంతకంటే ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలో నిర్భందాన్ని , అహంకారన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. దానిలో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములని కర్పోరేట్ సంస్థలకు వేలం వేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నారని, ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గత పది రోజులుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు.ఈ రోజు ఆ నాలుగు వందల ఎకరాలలో ఏమీ లేదని నిరూపించుకోవటం కోసం అక్కడున్న ఫారెస్టును తొలగించి భూములన్నింటినీ హద్దులు లేకుండా చెరిపివేయాలే పేరుతో జీవవైవిధ్యాన్ని దెబ్బతీసేందుకు, మొక్కలను తొలగించటం కోసం జేసీబీలను బుల్డోజర్లను తీసుకుని వచ్చారు.ఈ సందర్భంగా పోలీసు బలగాలను దింపి, బారీగేట్లను ఏర్పాటు చేయటంతో విద్యార్థులు తమ భూములను కాపాడుకోవటం కోసం ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేసి సుమారు 60 మందికి పైగా రాయ్‌దుర్గ్, మాధాపూర్, గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్లకు తరలించారు. వారితో పాటు మరో 200 మందిని అరెస్టు చేసే ప్రయత్నం చేస్తున్నారు.ఇది అత్యంత అవమానకరమైన ఘటన. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ఎవరైనా వచ్చి ముఖ్యమంత్రిని కలిసి సమస్యలు చెప్పుకోవచ్చని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఈ రోజు విద్యార్థులని చూడకుండా అమ్మాయిలని చూడకుండా, జుట్టు పట్టి మరి, గాయాలు చేసి, లాక్కుని పోయి, నిర్బంధాన్ని ప్రయోగిసూ పోలీసులు పిడిగుద్దులు గుద్దుతూ వ్యాన్లలో ఎత్తేవేస్తూ అరెస్టు చేయటాన్ని ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు భద్రాచలం డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండించాయి. తక్షణమే ఈ చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. యూనివర్సిటీలో దింపిన పోలీస్ బలగాలను వెనక్కి పిలిపించాలి. జేసీబీ, బుల్డోజర్లను అక్కడి నుండి ఖాళీ చేయించాలి. హెచ్‌సీయూకు చెందిన భూముల వేలాన్ని అపాలని ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు కోరుతుంది. అలాగే వేలం వేసిన భూముల సర్కులర్ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో విద్యార్థుల తరపున ముఖ్యమంత్రి ఇంటిని కూడా ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ ఘటనలనీ, నిర్బంధాలనీ, నియంతృత్వాన్ని ప్రజాస్వామికవాదులు, మేధావులు, విద్యార్థులు ఖండిరచాని ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు జిల్లా కమిటి కోరుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు నాయకులు,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పై మంత్రి తుమ్మల వాస్తవాలు వెల్లడించాలి

### ప్రాజెక్టు నిర్మానానికి తగిన నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలి.

### నీళ్ళ కేటాయింపులో జిల్లాకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం

### గోదావరికి గండి ఎందుకు పెట్టారు?

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పై మంత్రి తుమ్మల వాస్తవాలు వెల్లడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మంచికంటిభవన్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పత్రికా విలేఖరులు, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా రైతాంగానికి సాగునీళు ళ ఇవ్వకుండా తరలించే కుట్రలను సిపిఎం చూస్తూ ఊరుకోదనీ, జిల్లా రైతాంగానికి నీళ్ళు ఇచ్చిన తర్వాత నే ఇతర ప్రాంతాలకు తీసుకుని వెళ్ళాలని డిమాండ్ చేసారు.సాగునీటి కోసం జిల్లా వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన సిపిఎం. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీళ్ళు ఇవ్వకుండా తరలించే కుట్రలను సిపిఎం చూస్తూ ఊరుకోదనిహెచ్చరించారు.మంత్రి తుమ్మల గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు తీసుకువచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారని దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగం లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం లో జరుగుతున్న వాస్తవాలు వెలికి తీయడం కోసం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు జిల్లా నాయకత్వంతో కలిసి సీతారామ ప్రాజెక్టు నిర్మిస్తున్న కుమ్మరిగూడెం నుంచి జూలూరుపాడు వరకు ప్రాజెక్టు,పంప్ హౌస్ లు, కాల్వలు పరిశీలించామని తెలిపారు. ఈ సందర్భంగా వెల్లడైన వాస్తవాలును వివరించారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాలేదు,పని మద్యలోనే ఆగిపోయిందని, రిజర్వాయర్ లేదని,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గోదావరి నదికి గండికొట్టించి నీటిని సీతారామ కాలువకు మళ్ళించారన్నారు.ఈ నీళ్ళు దుమ్ముగూడెం ఆనకట్ట వల్ల




హెవీ వాటర్ ప్లాంట్, మిషన్ భగీరథ, సింగరేణి అవసరాల కోసం నిల్వ ఉన్నవి,గండి కొట్టడం వల్ల ఇప్పుడు పూర్తిగా అడుగంటి పోయాయి, తాగునీటికి కూడా కష్టాలు వస్తాయని, ముఖ్యమంత్రిని తీసుకువచ్చి హడావుడిగా ప్రారంబించింది పంప్ హౌస్ లు మాత్రమేనని తెలిపారు.గోదావరి జలాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి ఇవ్వడానికి ఎటువంటి పనులు చేపట్టలేదని, భద్రాచలం, పినపాక, కొత్తగూడెం, ఇల్లందు నియోజకవర్గాలకు నీళ్ళు రాకుండా కుట్ర చేసి డిజైన్ మార్చారని తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కాకుండా గోదావరి జలాలు ఆంధ్ర ప్రాంతానికి తరలించే కుట్ర దాగి ఉందని,నిర్వాసితులకు నష్టపరిహారం పునరావాసం పెండింగ్లో ఉన్నాయని, జూలూరుపాడు వినోబా నగర్ నుంచి సాగర్ కాలువకు నీటిని అక్రమంగా మళ్లించడం కోసం హడావుడిగా కాలువలు తవ్వారు, ఈ విషయాలు మేము గుర్తించామని ఆయన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు పెంచి ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న చెరువులకు పిల్ల కాల్వల ద్వారా అనుసంధానం చేస్తూ సాగు నీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు,పాత డిజైన్ ప్రకారం రోళ్ళపాడు కునీళు ళ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈనెల12 న కొత్తగూడెంలో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని, జిల్లా రైతాంగం మొత్తం కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్త ఉద్యమానికి సిపిఎం శ్రీకారం చుట్టిందని తెలిపారు,ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం సమాజ హితం కోరుకునేది పవిత్ర రంజాన్





### మండల వ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు

### వెల్లి విరిసిన మత సామరస్యం

**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా మసీదులో ఈద్గా వద్ద. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మతసామ రస్యాన్ని చాటుతూ వారి యొక్క గృహాలలో సేమియా పాయసాలతో తేనేటి విందును పలువురికి అందిస్తూ కులమతాలకు అతీతంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మంజు భార్గవి మాజీ వైస్ ఎంపీపీ వేసి ఎల్లయ్య తోపాటు వివిధ పార్టీల నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మసీద్ గురువులు మహమ్మద్ ఉమర్, ఎస్.కె ముస్తాక్ ముజాహిద్ మాట్లాడుతూ రంజాన్ అంటే ముస్లింలకు ఎంతో పవిత్రమని మాన్, నమాజ్, రోజా, జకాత్, హజ్ అనేవి ఇస్లాం మతానికి మూల స్తంభాలని. ఈ ఐదు సూత్రాలను రంజాన్ మాసంలో పాటించడం గొప్ప అవకాశంగా ముస్లింలు భావిస్తారు అన్నారు. ప్రతి మతానికి ఓ మూలగ్రంథం ఉన్నట్టే ఖురాన్ గ్రంథంలో మతానికి సంబంధించిన ఆచార వ్యవహారాలు ఉంటాయని. ప్రపంచంలోని ముస్లింలందరికి పవిత్ర ఖురాన్ మార్గదర్శకమైనదని. అలాంటి ఖురాన్ ఆవిష్కృతమైన సందర్భమే పవిత్ర రంజాన్ అన్నారు అందుకే ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ హాఫీస్ మొహమ్మద్ అతహార్ ఖయ్యూం ఎస్డి యూనుస్ పాషా మొహమ్మద్ నయుం, ఖలీద్, ఆరిఫ్, ఎండి ఆదం, ఎస్ డి ఖలీద్, ఎస్.కె బాబ, ఉమర్, మహమూద్ పాషా, అయూబ్, ఖదీర్, ఫారూఖ్, తయ్యబ్, ఫయూం, హాఖీం, సాబీర్, సత్తార్, షబ్బీర్, సర్వర్, ఖాదర్, సలీం, ముక్తార్, అలీమ్, తౌహిద్, జలాల్, ఖలీల్, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

# వనవాసీ విద్యార్థులకు వితరణ

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** చర్ల మండల కేంద్రంలో వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో నడుస్తున్న కొమరం భీమ్ విద్యార్థి నిలయంలో చదువుతున్న విద్యార్థులకు చర్లకు చెందిన జవ్వాది ప్రశాంత్ మిత్రబృందం 30 ట్రంకుపెట్టెలను మంగళవారం వితరణగా అందజేశారు.ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వనవాసీ గౌరవ సలహాదారు విశ్రాంత ఉపాధ్యాయులు బివిఎస్ఎల్ నరసింహారావు మాట్లాడుతూ జవ్వాది కుటుంబం తరపున సేవాకార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. వనవాసీ కళ్యాణ పరిషత్ అనుసరిస్తున్న విధానాలకు ఆకర్షితులై సంస్థ చేపడుతున్న కార్యక్రమాలలో భాగస్వాములై పలు సేవా కార్యక్రమాలు నిర్వహింస్తున్న జవ్వాది కుటుంబం సభ్యుల సేవా భావాన్ని కొనియాడారు. దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి దాతల వితరణకు సార్థకత తీసుకురావాలని మార్గనిర్దేశం చేశారు.పేద విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు వారికి తోడ్పాటునందించేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు జవ్వాది నరేంద్ర,జవ్వాది మురళీకృష్ణ, జవ్వాది శ్రీనివాసరావు, పామర్తి కౌశిక్, నిలయ కమిటీ సభ్యులు గోగికార్ రామ లక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్ బాబు, గొంది ప్రసన్న, పోలిన రమాదేవి, పాశికంటి శ్రీదేవి, శివరాజుల కిషోర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



